స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 31 - :: - హైదరాబాద్ శుక్రవారం 2-2-1962 - :: - 4 పేజీలు 7 నయాపైసలు

విజ్ఞాన వ్యాప్తిలో ప్రత్యేక గ్రంథాలయాల పాత్ర

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ప్రత్యేక గ్రంథాలయాలు, సమాచార కేంద్రాల భారతీయ సంఘం వాలుగవ సమావేశము యీనెల 14 నుంచి 17 వరకూ జియల్ గోరాలోని కేంద్ర ఇంధన పరిశోధనా సంస్థలో జరుగుతుంది. దీనితోపాటు శాస్త్రీయ పద్ధతులలో కమ్యూనికేషన్సు నిర్వహణ, భారత దేశానికి కేంద్ర విజ్ఞాన గ్రంథాలయ, సమాచార సర్వీసుల వికేంద్రీకరణ లేక కేంద్రీకరణ విషయాలపై గోష్ఠికూడా జరుగుతుంది.

మరో ఏడుగురు కాంగ్రెసువాదుల బహిష్కరణ

హైద్రాబాదు, ఫిబ్రవరి 1

అధికార కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్నందువల్ల ఈ దిగువ కాంగ్రెసువాదులు ఆరు సంవత్సరాలవరకు ఎ.పి.సి.సి. సంస్థ నుండి తొలగించింది. 1. సోమేశ్వర్ రావు సిద్దిపేట, 2. కె. రాజిరెడ్డి కామారెడ్డి, 3. పి. శంకరయ్య కామారెడ్డి, 4. కె. నారాయణ రావు కామారెడ్డి, 5. సి. బాలిరెడ్డి పులివెంకల, 6. పాణ్యం ఎర్రముని రెడ్డి ప్రొద్దుటూరు, 7. జి. రామచంద్రయ్య దొమ్మాట.

తెలంగాణా ప్రాంతంలో విద్యుచ్ఛక్తి వాడకం కోతకు నిర్ణయం

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఈనెల మొదటి తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని భూదాన యజ్ఞ పరిశ్రమంపై గోష్ఠికి ప్రారంభోత్సవము చేశారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములో డిసెంబరు 31వ తేదీన రాష్ట్ర సమాచార పబ్లిక్ రిలేషన్స్ శాఖవారు ఏర్పాటుచేసిన బాలల ఉర్దూ, తెలుగు, సాంస్కృతిక ప్రదర్శనల కార్యక్రమాన్ని శ్రీమతి పురుషోత్తం పాయ్ ప్రారంభించుతున్న దృశ్యము.

20 శాతం వాడకాన్ని తగ్గించాలని ప్రజలకు విజ్ఞప్తి

ఉత్పత్తికన్నా వాడకం పెరుగుతున్నందువల్ల ఏర్పడిన క్లిష్టపరిస్థితి

హైదరాబాదు, ఫిబ్రవరి 1

తెలంగాణా ప్రాంతములో విద్యుచ్ఛక్తి వాడకాన్ని పరిమితము చేయ ప్రభుత్వము నిర్ణయించింది. గృహోపయోగం కొరకు సినిమాలు, దుకాణాలు, వ్యాపారసంస్థలు వాడుకొనే విద్యుచ్ఛక్తిలో ఇరువది శాతము తగ్గింపు 1 62 ఏప్రిల్ మొదటినుండి అమలు జరుపబడుతుంది.

ఈ తగ్గింపు ఒక ఏడాది వరకు అమలులో ఉండగలదని ఆంధ్రప్రాంతములోగూడా ఇదే విధముగా విద్యుచ్ఛక్తి వాడకము తగ్గించబడగలదని తెలుస్తున్నది.

గడచిన పన్నెండు నెలల్లో వాడుకొన్న విద్యుచ్ఛక్తి ఎంతో లెక్క కట్టి దానిలో ఇరువది శాతము తగ్గింపబడుతుంది ఈనియమాన్ని పాటించని వాడకము దార్లు తొలుత హెచ్చరింపబడి ఆ హెచ్చరిక పాటింపబడనిచో విద్యుచ్ఛక్తి కనెక్షన్ తీసివేయబడుతుంది.

ఇక పెద్ద పారిశ్రామిక సంస్థల విషయములో ఎలక్ట్రిసిటీబోర్డు చీఫ్ ఇంజినీర్ ఆయాపరిశ్రమల అవసరాల పరిశీలించి అవి ఎంతవరకు 20 శాతము తగ్గించగలవో విచారించి వాని కోటా నిర్ణయిస్తారు. ఇవి కనీసము సాయంత్రము 6 నుండి రాత్రి పది గంటలవరకైనా ఇరువది శాతము విద్యుచ్ఛక్తి వాడకం తగ్గించేలా చూడబడుతుంది మిగతా కాలములో ఈ కోతను భర్తీ చేసుకోవచ్చును. భారీపరిశ్రమల విషయములో వాని ఉత్పత్తికి భంగము జరుగని విధముగా విద్యుచ్ఛక్తి వాడకము తగ్గించే ప్రయత్నము జరుగుతుంది.

ప్రజలకు విజ్ఞప్తి

విద్యుచ్ఛక్తి వాడకాన్ని తగ్గించుకోవలసిందిగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు ఒక విజ్ఞప్తి చేస్తూ విద్యుచ్ఛక్తి ఉత్పత్తికన్నా విద్యుచ్ఛక్తి డిమాండు పెరిగిపోయి వందువల్ల ప్రస్తుత వాడకాన్నిపరిమితపరచవలసి వస్తున్నదని తెలిసింది. ముఖ్యముగా 6 నుండి 9 గంటలవరకు విద్యుచ్ఛక్తి వాడకాన్ని తగ్గించాలని అవసరమైన స్థలములో అవసరమున్నప్పుడే లైటు వేసుకోవాలని కోరబడుతున్నది. ప్రతి ఇంటికి ఒక ఎలక్ట్రిక్ దీపపు మేర విద్యుచ్ఛక్తి వాడకము తగ్గించినా పరిస్థితి సాగుపడగలదని తెలుపబడుతున్నది.

భద్రతా మండలి సమావేశం

న్యూయార్కు, ఫిబ్రవరి 1

భద్రతా మండలి కాశ్మీరు సమస్యను చర్చించడానికి భారత కాలమానం ప్రకారం ఈరాత్రి 7-30 గంటలకు సమావేశమవుతున్నది. నేటి సమావేశములో పాక్ ప్రతినిధి జుల్ఫికార్ ఖాన్ మాట్లాడేదీ లేనిదీ లేక ఈ సమస్యపై చర్చ ఇండియాలో ఎన్నికలు ముగిసే వరకూ వాయిదా పడేదీ తెలియరాలేదు.

కరువుబత్తెం విలీనీకరణ సమస్య

ఉద్యోగుల డిమాండ్లు న్యాయసమ్మతమైనవేనని శ్రీ రాఘవాచార్యుల సమర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 1

శాసనమండలి సభ్యులు శ్రీ వి.పి. రాఘవాచార్యులు ఈ దిగువ పత్రికాప్రకటన గావించుచున్నారు:

"కరువుబత్తెం మూలవేతనములో కలిపేస్తూ కొత్త వేతనాలస్కేళ్ళు ప్రకటించినప్పుడుజాయింటుస్టాఫ్ కౌన్సిల్ తీర్మానానుసారమే జరిగినదని ప్రభుత్వము జారీచేసిన ప్రకటన ఒకటి నిన్నటి పత్రికలలో చదివాను. ఈసమస్యతో సన్నిహిత పరిచయంగల వాడినిగా ప్రభుత్వ ప్రకటనలోని కొన్నిఅంశాలపట్ల ఉద్యోగులు అవలంబించిన వైఖరిని స్పష్టంచేయదలిచాను.

సెప్టెంబరు 7 1961 నాటి జాయింటు స్టాఫ్ కౌన్సిల్‌లో ఉద్యోగుల మూలవేతనములో ఆంధ్రప్రదేశ్ కరువుబత్తెం అంటే 1469 నాటి పే కమిటీ సిఫారసు చేసిన కరువుబత్తెం, విలీనంచేసి (మొత్తం కరువుబత్తెం విలీనం చేయడం సాధ్యపడేదీయం) 1968 నాటి నుండి పెరిగిన జీవనవ్యయ ప్రమాణానికి అనుగుణముగా అదనపు కరువుబత్తెం మిన్హాలని తీర్మానింపబడినమాట వాస్తవమే. ఈ తీర్మానానుసారము ఉద్యోగులు అప్పటికి పొందుతున్న స్కేళ్ళ ప్రారంభ వేతనంలోను, అంతిమ వేతనములోను 80 నుండి 90 శాతము, కొన్ని స్కేళ్ళలో నూటికి నూరు పాళ్ళు, మరికొన్నింట 120 నుండి 140 శాతం కరువుబత్తెం కలిపి కొత్తస్కేళ్ళు నిర్మింపబడినవి. కాని ప్రస్తుతము ఉద్యోగములోఉన్నజారి వేతనం ఈకొత్త స్కేళ్ళలో నిర్ణయించే "ఫార్ములా" లోనే గారడీ అంతా ఉన్నది. ఈ ఫార్ములా ప్రకారం ఉద్యోగులు ప్రస్తుతం తెచ్చుకుంటున్నజీతం, కరువుబత్తెం కూడి ఆ మొత్తం 160 రూపాయలవరకు ఉంటే 10 రూపాయలు, 161-170 రూపాయల మధ్య ఎంత తగ్గినే 160 అవుతుందో అంత, 170 పైన 20 రూపాయలు తీసివేసి, కొత్తస్కేళ్ళలో వారిజీతం నిర్ణయింపబడుతుంది. అదనముగా యిచ్చిన 10-20 రూపాయల కరువుబత్తెం తీసివేసిన 10.20 రూపాయలతో సమానము కావడంవలన అదనపు కరువుబత్తెం ఇచ్చికూడా ఇవ్వనట్లే అయినది. ఇక కొత్తవేతనాల వలన ఉద్యోగులకు వచ్చేలాభమలా వారివేతనము కొత్తస్కేళ్ళలో పై "స్టేజ్" అంటే ఇంక్రిమెంటు సరిగావచ్చే స్టేజివద్ద నిర్ణయము కావడంవలన వచ్చే లాభమే. ఇది సర్వీసు ఎక్కువయిన కొద్దీ తక్కువయి నూటికి 80 మందికి పైగాఉద్యోగులకు 1-2 రూపాయలకన్న ఎక్కువ జీతం పెరుగుదల కావటంలేదు. కనుకనే ఉద్యోగులు ఈ "ఫిక్సేషన్ ఫార్ములా" మార్చవలసిందని ఆందోళన చేస్తూ వచ్చారు.

కొత్తస్కేళ్ళలో వేతననిర్ణయంచేసేటప్పుడు ఈరు 10 లు, 20 రూ.ల తీసివేతవలన కరువుబత్తెం 47 శాతం మొదలుకొని 78 శాతవరకే విలీనచేసినట్లయింది. కాని 90 శాతం 100 శాతం విలీనం చేయబడలేదు. కొత్త స్కేళ్ళ ప్రారంభ వేతనం, అంతిమ వేతనము చూచినప్పుడు మాత్రం కరువుబత్తెం అంతా విలీనంచేసినట్లు కనబడుతుంది. కాని ఈప్రారంభ వేతనం పెరుగుదల వలన కొత్తగా ఉద్యోగములో చేరే వారికి 1,2 ఏండ్ల సర్వీసుగలవారికి కానిమాత్రమే లాభం కలుగుతున్నది. ఏళ్ళ తరబడి ఉద్యోగంలోఉండి, జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల వలన యమయాతనల నను భవిస్తూ ప్రభుత్వానికి విశ్వాసంతో సేవచేసే ఉద్యోగులకు లాభం చేకూరడంలేదు. ఎప్పుడు జీతాల పునర్విచారణ జరిగినా అప్పటికి ఉద్యోగములో ఉన్నవారి కోరికపై జరుగుతుంది. కనుక అట్టి వారికి లాభం కలుగజేయడమే ఉద్దేశమై ఉంటుంది. కాని ప్రభుత్వం ఇప్పుడు జరిపిన జీతాల పునర్విచారణలో ఈ ఉద్దేశం సఫలం కాలేదు. ఇదే జనవరి 18 నాడు జరిగిన జాయింటు

(చివరపేజీ చూడుడు)

సహకార రంగంలో రాష్ట్రప్రగతి

18.130 లక్షల సంఘాల స్థాపన 13.84 కోట్ల ఋణాల పంపకం

హైదరాబాద్, ఫిబ్రవరి 1

1961 నవంబర్ 30 వ తేదీనాటికి మన రాష్ట్రములో గ్రామీణ సహకార సంఘాలు 19.18 లక్షలున్నాయి. కిందటి సంవత్సరానికై ఏర్పరచుకొన్నలక్ష్యము 20 లక్షలు. మూడవ ప్రణాళిక యొక్క తొలి సంవత్సరములో 1961 నవంబరు వరకు సహకార సంఘాల సభ్యులకు స్వల్ప మరియు మధ్యరకము ఋణాలు రు. 13 84 కోట్లు ఇవ్వబడినవి. ఈ సంవత్సరానికై పెట్టుకున్న లక్ష్యము రు. 24 50 కోట్లు సమీక్షాకాలములో ఎనిమిది ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు ఏర్పరచబడినవి. డిసెంబర్ నెల ఆఖరువరకు వ్యవసాయ చారు లక్ష రు 1 69 కోట్ల దీర్ఘకాలిక ఋణాలివ్వబడినవి. వీని వార్షిక లక్ష్యము రు. 2.65 కోట్లు. ఈ కాలములో మూడు మార్కెటింగ్ సొసైటీలు ఏర్పరచబడినవి. గోదాముల నిర్మాణానికి సహాయపడటమేకాక ప్రభుత్వము మార్కెటింగ్ సొసైటీలచే నాలుగు ప్రధాన గోదాములు 84 గ్రామీణ గోదాముల నిర్మాణానికి ఆర్థిక సహాయము ఇవ్వబడింది. వీని లక్ష్యము వరుసగా 6 మరియు 95 గోదాములు.

వర్తమానసంవత్సరములో 45 సొసైటీలు సమష్టి వ్యవసాయానికి ఏర్పరచబడినవి.

763 మంది సహకార శాస్త్రంలో శిక్షణ పొందారు. జిల్లాకు రెండు చొప్పున సహకార విజ్ఞాన బోధనయానిట్లు నిర్వహింపబడుతున్నవి. సమీక్షాకాలములో 545 ఆఫీస్ బేరర్లకు 4188 మంది మేనేజింగు కమిటీ సభ్యులకు 88499 సాధారణ సభ్యులకు శిక్షణ ఇవ్వబడింది.

కేశవగిరిలో జనవరి 31 నుండి 7 వ ఫిబ్రవరి వరకు దేవి దేవ ఆలయములో విశ్వ శాంతి కళ్యాణము అష్టగ్రహ కూట అరిష్ట నివారణకై శివ శాంతి రుద్రయజ్ఞ మరియు శాంతి కార్యక్రమములు జరుపబడును.

మరొక సిలోన్ పోలీసు అధికారి అరెస్టు

గత వారం తిరుగుబాటు సందర్భంగా

కొలంబో, ఫిబ్రవరి 1

గత వారము జరిగిన విఫల తిరుగుబాటు సందర్భముగా దక్షిణ సిలోన్ గ్యాలీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. ఇ. పెరేరాను నిర్బంధించినట్లు సిలోన్ ప్రభుత్వము నేడు ప్రకటించింది. వీరి నిర్బంధముతో యింతవరకు నిర్బంధించబడిన అధికార్లసంఖ్య 14కు పెరిగింది.

మాజీ నౌకాదళాధిపతి యింతవరకు పట్టుబడలేదు. తిరుగుబాటు తర్వాత మొదటి పర్యాయముగా సమావేశమైన పార్లమెంటు ప్రభుత్వ సమావేశము తిరుగుబాటు దారులను వారి పోషకులను లెక్కించక శిక్షించాలని కోరింది.

రాజూరా నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థి

జీపు ప్రమాదంలో మృతి

నాగ్పూర్, ఫిబ్రవరి 1

రాజూరా శాసనసభా నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాంచందర్ రావు ధోటెనోసోమ్ ముగ్గురు వ్యక్తులు నిన్న జీపుప్రమాదంలో మరణించారు.

శ్రీ ధోటె మహారాష్ట్ర శాసన సభ ప్రస్తుతసభ్యులుకూడ వీరుప్రయాణిస్తున్న జీపువేగం తప్పి 40 అడుగుల లోతుకాలువలో పడిపోయి యీ సంఘటన జరిగింది. మరోయిద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

పాక్ మాజీ ప్రధాని సుహ్రావర్దీ

దేశ విచ్ఛిత్తికి ప్రయత్నించాడని అయూబ్ ఆరోపణ

ఢాకా, ఫిబ్రవరి 1

తూర్పు పాకిస్తాన్ విచ్ఛిత్తికి, క్రమేణా పూర్తి పాకిస్తాన్ విచ్ఛిత్తికి మాజీప్రధాని సుహ్రావర్దీ శత్రువులతో కూడి పనిచేశాడని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ఆరోపించాడు.

శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీని మొన్న పాక్‌ప్రభుత్వం అరెస్టుచేసింది. సుహ్రావర్దీ చాలామంచివాడు, ప్రజ్ఞాశాలి కాని దేశభక్తి శూన్యమని అయూబ్ అన్నాడు.

ఏ శత్రువులతో కూడి సుహ్రావర్దీ పనిచేశాడో అయూబ్ చెప్పలేదు.

మహబూబునగరం జిల్లాలో 15 స్థానాలకు 38 మంది పోటీ

అధికసంఖ్యలో కాంగ్రెసు అభ్యర్థులే విజయము పొందు సూచన

(మా. వి.)

మహబూబ్‌నగర్, ఫిబ్ర 1

మహబూబునగరం జిల్లాలో అధికార కాంగ్రెసు అభ్యర్థులకు కాంగ్రెసు వాదులే స్వతంత్రులై పోటీ పడుటవల్ల కొన్ని నియోజక వర్గాలలో పరిస్థితులు కామారయినట్లు కొందరు భావించుచున్నారు. జిల్లా మొత్తములో 8 పార్లమెంటు స్థానాలు కలవు. ఇందులో ఒకటి వామపక్షీయులకు రిజర్వుస్థానము దీనికి ముగ్గురు అభ్యర్థులు పోటీ పడుచున్నారు. రెండవది జనరల్ పార్లమెంటు స్థానము దీనికి అయిదుగురు అభ్యర్థులు రంగములో పోటీచేయుచున్నారు. ఈ రెండింటిలో కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందే అవకాశమున్నట్లు కొందరు పరిశీలకులు భావిస్తున్నారు.

14 శాసనసభ స్థానాలలో గద్వాల నియోజక వర్గములో కాంగ్రెసు అభ్యర్థి పోటీలేకుండా ఎన్నికయినాడు, మిగతా 13 స్థానాలకు 80 మంది రంగములోనున్నారు. ఇందులో వాగర్‌కర్నూల్, అచ్చంపేట, ముద్దూరు రిజర్వు స్థానాలు యీ మూడింటిలో ఒకదానికి ముళ్కోడపు పోటీకలదు. మిగతా రెండింటిలో ముఖాముఖి పోటీ జరుగుచున్నది. అచ్చంపేట నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందు అవకాశం లేదని కొందరి అభిప్రాయం

మిగతా 10 జనరల్ అసెంబ్లీ స్థానాలలో కల్వకుర్తి, ఆలంపూరు, మహబూబునగర నియోజకవర్గాలలో ముళ్కోడవు పోటీగలదు. కల్వకుర్తి, ఆలంపూరు నియోజక వర్గాలలో కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందు అవకాశాలు చాలా కలవని కొందరు పరిశీలకు లనుచున్నారు.

మహబూబ్‌నగర నియోజక వర్గములో కాంగ్రెసు కమిటి తప్పనిసరి కొందరనుచున్నారు. కాంగ్రెసు అభ్యర్థికి పోటీగా స్వతంత్రపార్టీ అభ్యర్థి ఒకడు. స్వతంత్ర అభ్యర్థి ఒకరు పోటీ చేయుచున్నారు. స్వతంత్ర అభ్యర్థి ధోరణి విచిత్రముగా నున్నది. ఈ అభ్యర్థి జడ్‌చర్ల నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థిని బలపరుస్తూ ఈ నియోజక వర్గములో కాంగ్రెసుకు పోటీపడుచున్నాడు ఇతని తెరవెనుక స్వతంత్రపార్టీ, జనసంఘములాంటివి కృషి చేయుచున్నట్లుతెలియుచున్నది. అభ్యర్థి దశలో ఈ అభ్యర్థి స్థితి అయోమయమై కాంగ్రెసు అభ్యర్థి గెలిచే అవకాశ మేర్పడునని కొందరనుచున్నారు. జడ్‌చర్ల నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థికి స్వతంత్రునికి మధ్యముఖ పోటీ జరుగుచున్నది. ఈ నియోజక వర్గములో స్వతంత్రడగుటవల్ల కాంగ్రెసు విజయానికి కొంత అవరోధము కలుగవచ్చునని పరిశీలకులు కొందరనుచున్నారు.

కొడంగల్ నియోజకవర్గములో కాంగ్రెసు అభ్యర్థికి స్వతంత్రపార్టీ అభ్యర్థికి స్వతంత్రపార్టీ అభ్యర్థికి అభ్యర్థి పోటీజరుగుచున్నది. ఈనియోజకవర్గములో స్వతంత్రపార్టీ ప్రాబల్యముండుటవల్ల కాంగ్రెసు గెలుపొందు అవకాశము రోజురోజుకు సన్నగిల్లుచున్నదని కొందరనుచున్నారు. కొల్లాపురం నియోజకవర్గంలో కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీలకు ముఖాముఖి పోటీ జరుగుచున్నది. ఈ నియోజకవర్గములో కొందరు కాంగ్రెసు వాదులు కమ్యూనిస్టులతో రహస్యంగా చేతులు కలుపుటవల్ల కాంగ్రెసు అపజయానికి దారితీయుచున్నదని కొందరు భావించుచున్నారు.

షాద్‌నగర్ ఆత్మకూరు మండల నియోజక వర్గాలలో ఈ మూడు నియోజక వర్గాలలో ఆత్మకూరుతప్ప మిగతా రెండింటిలో కాంగ్రెసు విజయాన్ని సాధించ గలదని పరిశీలకులు అనుచున్నారు. ఆత్మకూరులో స్వతంత్ర అభ్యర్థికి ఎక్కువ అవకాశాలు కనబడుచున్నవి. వరపర్తి నియోజక వర్గములో కాంగ్రెస్‌దే పైచేయిగా నున్నదని కొందరనుచున్నారు

జిల్లా మొత్తములో మూడు నాలుగు నియోజక వర్గాలు తప్ప మిగతా అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయాన్ని సాధించగలరని భావింపబడుచున్నది.

నేపాల్‌లోని భాంపా తెగ వారికి ఆయుధాలు

గుర్తుతెలియని విమానాలు సరఫరా చేస్తున్నాయట

నేపాల్, ఫిబ్రవరి 1

నేపాల్‌లోని ముస్తాంగ్ ప్రాంతములోని భాంపాలకు గుర్తుతెలియని విమానాలు ఆయుధాల సరఫరా చేస్తున్నాయని నేపాల్ ప్రభుత్వవిదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలిపారు.

నేపాల్‌లోకి భాంపాలు ఇండియా నిక్కింలగుండా టిబెట్ కాందిశీకులుగా ప్రవేశించారు. వీరు తమకు దలైలామా మద్దతుఉన్నదని చెప్పుకున్నారు- టిబెట్‌లో భాంపాలది బలమైన తెగ-దలైలామా భారతదేశంలో ఆశ్రయము పొందడానికి వీరే కారణమనారు. భాంపాలఆగడాలవేత పేరుతో నేపాల్‌లో చైనీస్ సైన్యాల ప్రవేశానికి అనుమతిని చైనా ప్రజలు కోరవచ్చని నేపాల్ విదేశాంగశాఖ ప్రతినిధి తన అనుమానాన్ని వ్యక్తము చేశాడు. ముస్తాంగ్ ప్రాంతములోని భాంపాల అశాంతి సమాజ భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా నేపాల్ సైన్యాలు అదుపులో పెట్టే స్థితిలో లేవని తతను తెలిపాడు-

—...

అష్టగ్రహ కూటమి సందర్భముగా ఫిబ్రవరి 9 మరియు వాలుగవ తేదీలందు మాంస విక్రేతల సంఘము వారు తమదుకాణాలు మూసివేస్తారు జియాగూడా, గౌలిపురా, ఆంబర్‌పేట, వికింద రాబాదులలోని వధశాలలుగూడా మూసిఉంటాయి.

కాంగ్రెసుకు అత్యధిక ఓట్లిచ్చి గెల్పించాలి

వరంగల్ జిల్లాలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఎన్నికల ప్రచారం

(మా. వి)

హైద్రాబాద్, ఫిబ్ర 1

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సందర్భంగా డిసెంబరు 31 వ తేదీన వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తి, వరదన్నపేట, తొర్రూరు, మరిపెడ గ్రామాలలో పర్యటించి బహిరంగసభలందు ప్రసంగించారు.

కాంగ్రెస్ చరిత్ర ఉదాత్తమైనదని దేశాభివృద్ధికి తొలినుండి కృషిచేస్తున్నదని ప్రజలంతా అత్యధిక సంఖ్యలో కాంగ్రెసు అభ్యర్థులకే ఓటుచేసి ఈ ఎన్నికలలో గెల్పించాలని కోరారు. కమ్యూనిస్టుల దురాగతాలు తెలంగాణా ప్రజలకు బాగా ఎరుకేనని వారు రాక్షసులన్నారని స్వతంత్ర పార్టీ ఎన్నికల గుర్తు చుక్క అని ఈ రెండు పార్టీల అభ్యర్థులకేకాక ఏ పార్టీకి చెందని ఇండిపెండెంట్లకు కూడ ఓటు వేయరాదని చెప్పారు.

హసన్‌పర్తిలో జరిగిన బహిరంగ సభకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి కనకరత్నమ్మ అధ్యక్షత వహించారు. వరంగల్ పార్లమెంటు సీటుకు పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థి బాకర్ అలీ మిర్జా మహబూబాబాద్ పార్లమెంటు సీటుకు కాంగ్రెసు అభ్యర్థి మధుసూదన్ రావు గారలు ప్రసంగించారు.

వరదన్నపేటలో జరిగినసభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లిలక్ష్మీనరసయ్య తొర్రూరులో జరిగిన సమావేశానికి శ్రీ ఎం. వెంకట్రాములు మరిపెడలో జరిగిన సభకు గండికుల్లి కాళ్ళనరావు అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వరంగల్ మెడికల్ కాలేజీలోని మిగతా 50 సీట్లు ప్రభుత్వం తీసుకోగలదని త్వరలోనే ఈ సందర్భంలో నిర్ణయం చేయబడగలదని పోచంపాడు ప్రాజెక్టుకై కేంద్రం ఇచ్చిన రు. 4 కోట్లు కాక తెలంగాణా మిగులు బడ్జెట్ నుండి రు. 8 కోట్లు ప్రాంతీయ సంఘ ఆమోదంతో ఖర్చు పెట్టబడగలవని పత్రికా ప్రతినిధులకు తెలిపారు. ఈ జిల్లా పర్యటనను పూర్తిచేసుకొని ముఖ్యమంత్రి నల్లగొండ వెళ్ళారు.

చిత్తూరుజిల్లాలో బంగారు గనులు

హైదరాబాదు, ఫిబ్రవరి 1

చిత్తూరుజిల్లాలోని రామగిరి బంగారుగనుల పరిశ్రమను పునరుద్ధరించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆలోచిస్తున్నది.

పాలమానేరు తాలూకాలో కనగుండిలో బంగారమునిచ్చు క్వార్ట్జు పొరలు కనుగొనబడినవి ఇవి కోలారు బంగారు గనుల వరకు విస్తరించబడినటుల తలచబడుతున్నది. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశులో వజ్రాల ఉత్పత్తి లేకున్నను, ప్రఖ్యాతిగాంచిన కోహినూరు, రీజెంటు, పిట్టువజ్రాలను ఈ రాష్ట్రమే ప్రపంచానికి సరఫరా చేయగలిగినది.

బ్రిడ్జి పైనుండి జీపు నదిలోపడి ముగ్గురి మృతి

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

రామచందర్ రావుధోటే ఎం. ఎల్. ఏ. (మహారాష్ట్ర) మరో ఇద్దరు గత నెల 30వ తేదీన ఆదిలాబాద్ జిల్లా జనగామ బ్రిడ్జివద్ద జీపు ప్రమాదానికి లోనై అసువుల బాశారు. ఈ జీపులో మొత్తము 7 గురు కలరు.

ఈ జీపు మలుపు తిరుగలోయిబ్రిడ్జి పైనుండి నదిలో పడింది. దీనిలో రాజూరా తహసిల్దార్ అబ్దుల్ ఖతీ, రామచంద్రరావుధోటే, ఉధోజి కాంట్రాక్టర్, ఖలీల్ రెవెన్యూఇన్‌స్పెక్టర్, ఖలీల్ అహ్మద్ రైతు, షేక్ ఇమామ్ సగీర్ (డ్రైవర్) కలరు- రామచందర్ రావుధోటే ఉధోజి వెంటనే చనిపోగా షేక్ ఇమామ్ ఆస్పత్రిలో ప్రాణాలు వదిలారు-

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

నేడు స్త్రీల రోజు

నేడు ప్రదర్శనమునకు స్త్రీలకు మాత్రమే ప్రవేశము కలదు.

స్టాల్ హోల్డర్లు సా. 8-00 గం. కల్లా తమ స్టాల్స్‌లో వుండవలెను. ఎగ్జిబిషన్‌కు వచ్చేముందు తమ పిల్లల జేబులలో పేరు, అడ్రసుగల చీటీలు వుంచవలసినదిగా స్త్రీలను కోరనైనది. (Ex 62—47)

నెహ్రూ విజయం నమ్మదగిందే: డా॥ లోహియా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

"ప్రధాని శ్రీ నెహ్రూ ఎన్నికలో నెగ్గుతాడనేది నమ్మదగిన విషయం. వాకుగూడ విజయావకాశం వుంది. లేకపోతే మహాఅంటే నాడిపాతిట్టు అవుతావచ్చు" అనిడా॥ రామ్‌మనోహర్ లోహియా ఒకవిలేఖరితో అన్నారు.

పుల్పూర్ నియోజకవర్గ ఫలితం ఎలావుండగలదని అడిగిన ప్రశ్నకు డా॥ లోహియా పై విధంగా చెప్పారు. ఈ నియోజకవర్గంనుండి ప్రధాని శ్రీ నెహ్రూతో డా॥ లోహియాతోపాటు మరోముగ్గురు పోటీచేయుచున్నారు

పాక్ నూతన రాజ్యాంగం

ఫిబ్రవరి 8వ వారంలో ప్రకటింపబడుట ఖాయం

డక్కా, ఫిబ్రవరి 1

రెండు సంవత్సరాల నుండి కొనసాగుచున్న మార్షల్ లా క్రింద పాకిస్తాన్ నూతన రాజ్యాంగం ఫిబ్రవరి 8వ వారంలో ప్రకటింపబడుతుందని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ లాహోర్ నుండి నిన్న యిచటికి రాగానే ప్రకటించారు. ప్రకటింపబడు తేదీ మారదని ఆయన స్పష్టపరచారు.

భారతీయునితో శ్వేత బాలిక వివాహం

దక్షిణాఫ్రికావివాహచట్టం క్రింద ఇగ్గవురిపై అవినీతి ఆరోపణ

కేప్‌టౌన్, ఫిబ్రవరి 1

ఒక భారతీయుని వివాహమాడిన 22 సంవత్సరాల శ్వేతబాలిక వివాహము దక్షిణాఫ్రికాలో గుర్తింపబడలేదు. భార్యాభర్తలిరువురు అవినీతిగా ప్రవర్తించారని నేరమారోపించబడినది. దక్షిణాఫ్రికా పౌరులయిన వీరు ఇద్దరు కాలీఖరీలో వివాహం చేసుకున్నారు.

దక్షిణాఫ్రికా వివాహచట్టంక్రింద వీరి వివాహం అక్రమం. వీరికి రెండు సంవత్సరాల శిక్ష విధించుటకు చట్టం అనుమతిస్తుంది.

ఛార్లెట్‌రోడ్, సిరశ్‌సింగ్ వివాహానంతరం డర్బన్‌కు తిరిగివచ్చి అచట ఒక హోటల్ లో శ్వేతజాతుల గదిలో దిగారు, వారికి వ్యతిరేకముగా ఉన్న సాక్ష్యంలో ఇదొకఅంశం. వీరు నివసించు గది సమీపగది గోడపైనుండి ఒక డిటెక్టివ్ గదిలోకిచూడగా వారు ప్రేమకలాపాలు సాగిస్తుండిరట. రోజ్ చట్ట ప్రకారం అవివాహితే. కనుక ఇద్దరిపై అవినీతి నేరారోపణ చేయబడింది.

...—

అష్టగ్రహకూటమి అరిష్టదాయకం కాదని శ్రీ వీరభద్రస్వామీజీ వెల్లడి

రాజమండ్రి, ఫిబ్రవరి 1

ఈ వారం జరుగనున్న అష్టగ్రహకూటమివల్ల అరిష్టాలేవీ జరుగవని రమణమహర్షి శిష్యులు శ్రీ వీరభద్రస్వామీజీ మొన్న ఇచ్చట విలేఖరులతో చెప్పారు.

ఉత్తర భారతదేశాన్ని పర్యటించి తిరిగివచ్చినస్వామీజీ విలేఖరులతో మాట్లాడుతుఅష్టగ్రహకూటమి, తత్ఫలితాలనుగూర్చి పండితులతోను, సాధువులతోను చర్చలు జరిపానని, చర్చల వల్ల గ్రహకూటమివల్ల అరిష్టాలుండవని తేలిందని, యీ విషయమై ప్రజలు భయపెట్టుచున్నవారు వారికి గొప్ప హానికలిగిస్తున్నారని అన్నారు.

ఎ.ఐ.సి.సి. ప్రతినిధి హైదరాబాదు రాక

కాంగ్రెసు తిరుగుబాటుదార్ల చర్యల దర్యాప్తునకు

హైదరాబాదు, ఫిబ్రవరి 1

జనరల్ ఎన్నికలలో పోటీచేయు అధికార అభ్యర్థులకు వ్యతిరేకంగా పరోక్షంగాను ప్రత్యక్షంగాను పనిచేయు కాంగ్రెసువాదుల చర్యలను పరిశీలించడానికి అఖిల భారత కాంగ్రెసు సంస్థ ప్రతినిధిగా నియోగించబడ్డ హిమాచలప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై. ఎస్. పర్మార్ నిన్న యిక్కడికి వచ్చారు. శ్రీ పర్మార్ యీనెల 12 వ తేదీవరకు యిక్కడ వుండి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో (నిజామాబాదు, వరంగల్ కర్నూలు జిల్లాలతో సహా) పర్యటించి తన నివేదికను ఎ.ఐ.సి.సికి అందజేస్తారు.

అధికార అభ్యర్థులతో పోటీపడుతున్నందుకు తెలంగాణాకు చెందిన 88 మంది, ఆంధ్రకు చెందిన 89 మంది కాంగ్రెసు తిరుగుబాటుదార్లను రాష్ట్ర కాంగ్రెసు సంఘసంస్థనుంచి బహిష్కరిస్తూ క్రమశిక్షణ చర్యలు తీసుకొన్నది. —...

సిద్దంబర్ బజారు వెండి, బంగారం వర్తక సంఘంవారు యీ నెల 3, 4, 5 తేదీలలో గాయత్రీ యజ్ఞమును జరిపెదరు. పేదలకు అన్నదానము చేయబడును.

ప్లవ సం॥ పుష్య బ॥ ద్వాదశి
వ 2-37 మూల వ 1-57
వ వ 12-26 మొ: 1-57 వరకు
పునః రా వ 10-49 మొ: 12-18వరకు
తిథిద్వయం (12+13లు)
[శాలివాహన శకము: 13-11-1883]
2-2-1962 శుక్రవారము

"స్థావరములు జంగమములుఁ దన్నుఁగలయ విలయ మొందిన ఘటపృష్ఠవిధము దాల్చు భూమి సంబు వుల్ మ్రింగు నంబువులనగ్ని యగ్ని ననిలుం డనిలుఁ ద్రావు నాకసంబు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

2 ఫిబ్రవరి 1962
శుక్రవారము

అష్టగ్రహ కూటమి

కొన్ని నెలలనుండి యెక్కడ జూచినప్పటికిని అష్టగ్రహ కూటమిని గురించి చర్చలు జరుగుచున్నవి. పత్రికలలో యీ విషయమై అనేక వ్యాసాలు, వార్తలు ప్రకటితమగుచున్నవి. ఈ వ్యాసాలలో అభిప్రాయ భేదాలు గోచరించుచున్నవి. మన దేశములోనేగాక విదేశాలలోను యీ విషయమై ప్రస్తావనలను పత్రికలు వెల్లడిజేయుచున్నవి. ఈ నెల అయిదు ఆరు తేదీలలో అష్టగ్రహకూటమి జరుగగలదు. అయిదవ తేదీ అనగా అమావాస్యనాటి సూర్యగ్రహణము ప్రపంచ మంతటను గోచరించుట లేదు. మన దేశములోగూడ యీ సూర్యగ్రహణము కనుపించదని తెలియుచున్నది. కొన్ని ప్రాంతాలలోనే యీ గ్రహణము కనుపించగలదు.

అష్టగ్రహకూటమిని గురించి భిన్నమైన అభిప్రాయాలు ప్రకటిత మగుచున్నవని పైన ప్రస్తావించియున్నాము. ఒకేరాశిలో యెనిమిది గ్రహాలు ప్రవేశించుట అష్టగ్రహకూటమి. కాని యీ సారి యెనిమిది గ్రహాలు కలియుటలేదని ఏడు గ్రహాలు మాత్రమే ఒకచోట చేరుచున్నవని చెప్పబడుచున్నది. అందుచేత నిజానికి యిది అష్టగ్రహకూటమి కాదని కొందరు జ్యోతిశ్శాస్త్రజ్ఞుల మతమైయున్నది. సత్యమేమయినప్పటికినిప్రజలలో యెక్కడ జూచినను యీ విషయమే ప్రాధాన్యత వహించుచున్నది. పట్టణాలలోనే గాక పల్లెటూళ్ళయందును, ప్రతివాడలోను, ప్రతి గృహమునందును, విద్యావంతులలోను, విద్యావిహీనులలోను యీ కూటమిని గూర్చిసంభాషణలు జరుగుచున్నవని సర్వజనులకు తెలిసిన విషయమే.

మన ప్రాంతములోనే గాక దేశమందలి వివిధ ప్రాంతాలయందును యజ్ఞాలు జరుగుచున్నవి. గ్రహకూటమి శాంతియే యీ యజ్ఞాల ఉద్దేశ్యము. యజ్ఞాలలో మంత్రాలను మైక్రోఫోనులద్వారా ప్రజలకు వినిపించుచున్నారు. అది యేమి చిత్రమో కాని యజ్ఞాలనుచేయు కొన్ని ప్రదేశాలలో యిరువదినాలుగు గంటలలో కొన్ని గంటలు మాత్రమే మంత్ర పఠనము వినిపించి నప్పటికిని మిగిలిన కాలమంతయు దూరశ్రవణ యంత్రాలు సినిమా పాటలను ఘోషించుచున్నవి. రేపు అష్టగ్రహకూటమివల్లజరుగు అశాంతి మాట యేమోగాని యీనాడు యీ దూర శ్రవణ యంత్రాల ఘోషణవలన ప్రజలకుదినాల తరబడి నిద్రాభంగమై అశాంతి కలుగుచున్నది.

అష్టగ్రహ కూటమి వలన ప్రళయము సంభవించగలదని కొందరిలో భయాందోళనలు వ్యాపించియున్నట్లు తెలియుచున్నది. ఇటువంటి భయాందోళనలు సమాజములో వ్యాపించుట శ్రేయస్కరముకాజాలదు. అక్కడక్కడ యేవో కొన్ని అరిష్టములు గలిగినప్పటికిని యీ అష్టగ్రహ కూటమివలన ప్రపంచము తలక్రిందు గాదని యు, ప్రళయము సంభవించ దనియు విజ్ఞులైన జ్యోతిశ్శాస్త్రజ్ఞుల అభిప్రాయమైయున్నది. అందుచేత ప్రజలలో భయాందోళనల వ్యాప్తిని తొలగించ వలసియున్నది. ముఖ్యముగా జ్యోతిశ్శాస్త్రజ్ఞులైనవారు కొంతశ్రద్ధ తీసుకొని ప్రజలలో యిటువంటి భయాందోళనలు యేర్పడకుండునట్లుగా ప్రబోధము గావించవలసియుండును.

ఈ సందర్భమున సాధారణ జనులలో యెక్కువ వ్యాప్తిగాని మరొక అభిప్రాయమును గూడ గుర్తించ వలసియున్నది. అష్టగ్రహకూటమి అరిష్టదాయకము కాకపోవుటయేగాక లోక కల్యాణకరమైన దనునది యే యీ అభిప్రాయము. అనేక సంవత్సరముల తరువాత ఒకే రాశిలో యేడు గ్రహాలో లేక యెనిమిది గ్రహాలో చేరినపుడు ప్రపంచానికి క్షేమము కలుగుటయే ప్రకృతి ఉద్దేశమని మరికొందరు జ్యోతిశ్శాస్త్ర వేత్తల అభిప్రాయమై యున్నది. ఈ అభిప్రాయము పత్రికలలో ప్రకటితమైనది. కాని యేకారణము వల్లనో యీఅభిప్రాయము జనులలో యెక్కువ వ్యాప్తిని పొందలేదు. అష్టగ్రహ కూటమి ఫలితముగా భౌతిక విజ్ఞానరంగములో యేదోయొక నూతన పరిశోధన జరుగ గలదనియు, బహుశా అది భారత దేశములోనే జరుగవచ్చుననియు, యీ మధ్య కొందరు విద్వాంసులు ప్రసంగవశమున మాతో ప్రస్తావించి యున్నారు. ఈ విధముగ అష్టగ్రహకూటమిని గురించి ప్రజలు యెక్కువగా ఆందోళన పడవలసిన ఆవశ్యకత కనుపించుటలేదు. మన పురాణాలలో చెప్పిన సంగతుల ప్రకారమయి నప్పటికిని కలియుగము అంత మగుటకు యింకను చాల సంవత్సరాలు గడవ వలసియుండును. అక్కడక్కడ యేదో కొంత జననష్టము, ఆస్తినష్టము, సంఘర్షణలు సంభవించి నప్పటికిని సృష్టి ఆగిపోవునని చెప్పుట అసంగతము. కావున యీ విషయమై జనులు అలజడిని, ఆందోళనను పొందవలసిన అవసరము లేదని మేము భావించుచున్నాము.

—..

నేపాలు ప్రజల దుశ్చర్య

కాట్మండు, ఫిబ్ర 1

కాట్మండుకు తూర్పునగల పశ్చాతిలో ఒక ఊరేగింపు తీయబడి ప్రస్తుతం భారతదేశంలో ఉంటున్న నేపాల్ ప్రతిపక్ష నాయకులు జనరల్ సుబర్న షంషేర్, భారత షంషేర్ ల బొమ్మలతోపాటు ప్రధాని నెహ్రూ బొమ్మ గూడా నది ఒడ్డున తగులపెట్టబడిందని తెలుస్తున్నది.

మహబూబ్ నగర్ సమీపాన సేవానికేతన్

శాంతినికేతన్ స్థాయినందాలని సంస్థను ప్రారంభిస్తూ శ్రీ అయ్యంగార్ ఆకాంక్ష

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 1

శాంతినికేతన్‌లో రవీంద్రనాథ్ టాగూరు, వార్ధాలో మహాత్మాగాంధిస్థాపించినవిద్యాసంస్థలపద్ధతిలో "సేవానికేతన్" అనునొకవిద్యాసంస్థ గతనెల30న యిచటికి సమీప మందలి పటవృక్షం క్రింద రెవిన్యూ బోర్డు సభ్యులు శ్రీ ఎస్. ఏ. అయ్యంగార్ ప్రారంభించారు.

ప్రసిద్ధ వటవృక్షం క్రింద గాంధీజీ వర్ధంతినాడు నెలకొల్పబడిన యీవిద్యాసంస్థ విద్యతో పాటు సాంఘిక, సాంస్కృతికాభివృద్ధి గూడ ధ్యేయంగా పెట్టుకొన్నది.

నేడు పాఠశాలలలో సాంఘిక, సాంస్కృతిక విషయాలను విస్మరించి పాఠ్యప్రణాళికే ప్రాధాన్యమీయబడుచున్నది. గ్రామాలలో సాంఘిక సేవ చేయుటవల్ల మంచి పౌరులుగా తయారగుటేగాక విద్యార్థులలోసేవానిరతి, త్యాగము, బాధ్యత, మానవుని పట్ల ప్రేమ కలుగుతాయని శ్రీ అయ్యంగార్ చెప్పారు.

సేవానికేతన్ శాంతినికేతన్ వలె అభివృద్ధిచెంది ఆంధ్రప్రదేశ్‌ను అదర్శవంతమొనర్చాలని శ్రీ అయ్యంగార్ కాంక్షించారు.

"పెక్కురు గాంధీలను, టాగూర్‌లను, నెహ్రూలను ఉత్పత్తి చేయుటే మాధ్యేయం ప్రక్క గ్రామాలైన తిమ్మసానిపల్లి, దొడ్డవానిపల్లివిద్యార్థులకు కృషి నిలయాలు" అని సంస్థాపకులు శ్రీసుబ్రహ్మణ్యశాస్త్రి చెప్పారు.

ఒక స్థానిక భూస్వామి సంస్థకయిన్ ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు రు. 1000 మంజూరు చేసింది. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వసతి యేర్పాట్లతై మామూలునిర్మాణాలు చేయబడతాయట.

...—

ఏలేశ్వరంలో రెండు ముఠాల మధ్య ఘర్షణ

ఒకవ్యక్తి మరణం

(మా. వి.)

నిజామాబాద్, ఫిబ్ర 1

నిజామాబాద్ తాలూకాలోనున్న ఏలేశ్వర్ గ్రామములో యీ మధ్య రెండు ముఠాల మధ్యజరిగిన సంఘర్షణలో భూమయ్య అను వ్యక్తికితలపై బలమైన గాయము తగులుటచే మరణించినట్లు వార్త అందినది. పోలీసులు దర్యాప్తుచేసి ముగ్గురిని అరెస్టుచేశారు.

× + ×

ఆర్మూరునమీపమున గతమాసాంతమున కారుక్రిందపడి బలమైన గాయాలకు గురైన లక్ష్మయ్య మూడురోజుల తదుపరి చనిపోయినాడు.

× × ×

గత నెల 28 న డిచ్చిపల్లి సమీపాన సాయన్న అను వ్యక్తి శవము దొరికినట్లు తెల్సినది. పోలీసుల అనుమానము పై ముగ్గురు వ్యక్తులు అరెస్టుచేయబడినట్లు తెలుస్తున్నది.

... ...

రిపబ్లిక్‌దినోత్సవమునాడు నిజామాబాద్‌లో కారు ప్రమాదములో ఇద్దరుల్లా అను వ్యక్తి మరణించాడు.

—...

భారతదేశంలో బొగ్గుగనుల నిర్మాణం

సోవియట్ సహాయంతో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

భారతదేశమంతటలోకి పెద్దదైన కటహారాలోని కోకింగ్‌బొగ్గు కాన్ సంట్రేషన్ కర్మాగారంపశ్చిమబంగాగనులవద్ద 1966లో వుత్పత్తి ప్రారంభిస్తుంది.

లెనిన్‌గ్రాడ్ బొగ్గుగని డిజైనింగు సంస్థకుచెందిన ఇంజినీర్లు యీ కర్మాగారానికి డిజైను తయారు చేస్తారు. కొంతమంది ప్రవీణులు యీ ప్రాజెక్టు వివరాలనుగూర్చి నిర్ణయించడానికి జనవరి 27న లెనిన్‌గ్రాడ్ నుండి ఢిల్లీకివచ్చారు.

లెనిన్‌గ్రాడ్ ఇంజినీర్లు తయారుచేసిన డిజైన్లననుసరించి భారతదేశములో, కోర్బాబొగ్గుగని ప్రాంతంలో రెండు గనులు నిర్మించబడతాయి. ఈ రెండిటిలో మొదటిది సాలుకు 5లక్షల టన్నులు, రెండవది 10 లక్షలటన్నుల బొగ్గును త్రవ్వితీస్తాయి ఇవి భారత బొగ్గుగని పరిశ్రమలో కంతటికి పెద్ద సంస్థలవుతాయి.

కోర్బా ఆవిరి విద్యుత్ కేంద్రానికి సాలుకు పదిలక్షల టన్నులబొగ్గు కోల్ ఉత్పత్తిచేసే ఒక గనిని కూడా లెనిన్‌గ్రాడ్ సంస్థ డిజైన్ చేస్తున్నది.

అనుమతి లేకుండా నామినేషన్లు దాఖల్ చేసిన కాంగ్రెస్‌వారు

క్రమశిక్షణ చర్యకు ప్రదేశ్ కమిటీలకధికారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

పార్టీఅనుమతి లేకుండా నామినేషన్ పత్రాలను దాఖల్ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులపై వెంటనే క్రమశిక్షణా చర్యను తీసుకొనుటకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలకు సంపూర్ణ అధికారాలీయబడినవని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిఖ్ అలీ నిన్న యిచట చెప్పారు.

పోరపాటుచేసిన కాంగ్రెస్ వారిపై విచారణ జరిగేవరకు సస్పెండ్‌చేస్తారు. వచ్చే జనరల్ యెన్నికల విషయమై క్రమశిక్షణారహితంగా ప్రవర్తించు కాంగ్రెస్ వాదుల వివరాలు ఎ. ఐ. సి. సి. కి అందుటకు యింకా కొంతకాలం పడుతుంది. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యింతవరకు 100మందిని సస్పెండ్ చేసింది.

—..

ఇండియా సాధించిన ఆర్థికాభివృద్ధి

'ఎయిడ్ ఇండియా క్లబ్'

ప్రశంస

వాషింగ్‌టన్, ఫిబ్రవరి 1

ఇండియా, తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరానికై 12950 బిలియన్‌డాలర్లు ఇవ్వడానికిఅంగీకరించిన అమెరికా, ప్రపంచ బ్యాంకు, కొన్ని పారిశ్రామిక దేశాలు మంగళవారంనాడు భారత ప్రగతిని శ్లాఘించి తమ జాయింటు ఆర్థిక సహాయాన్ని విధిగాచేస్తామనితిరిగివాక్కాణించాయి.

ఎయిడ్ ఇండియాక్లబ్బువారుఅయిదవసారి సమావేశమై రెండురోజుల పాటుచర్చలు జరిపారు ప్రపంచబ్యాంకు ప్రెసిడెంటు అధ్యక్షతవహించారు. కెనడా, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ, జపాన్, బ్రిటన్, అమెరికా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులుహాజరయ్యారు. ఆస్ట్రేలియా అంతర్జాతీయ ద్రవ్యనిధివారు పరిశీలకులను పంపారు.

ప్రపంచబ్యాంకు ప్రకటనలో ఇలా ఉన్నది: "గతసంవత్సరంలోఇండియా పొందిన ఆర్థికాభివృద్ధిని, అది తన ప్రాజెక్టుల నిమిత్తం ఇచ్చిన ఆర్థర్లను గమనించాం. ఇండియాకు భవిష్యత్తులో ఇంకావిదేశ సహాయం1962-63 లో అవసరమవుతుందని గ్రహించి తిరిగి 1962 మే నెలలో సహాయము అందజేయడానికి అంగీకరించాం. ఈ క్లబ్బులోనిఇతర దేశాల సలహానుసరించి, ఇండియా అభివృద్ధికి ఇంకా తక్కిన దేశాలసహాయపడేట్టు ప్రపంచబ్యాంకు కృషి చేస్తూంటుంది".

—...

స్వల్పశక్తి టర్‌బయిన్లు యేర్పాటు

ఉత్తరభారత పర్వత ప్రాంతాల్లో 20 స్థలాలయెంపిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

ఉత్తరభారత పర్వత ప్రాంతాలలో స్వల్పశక్తి టర్ బైన్లను నెలకొల్పుటకు దాదాపు 20 స్థలాలు యెన్నుకోబడినవి.

పర్వతప్రాంతాలలో ప్రవహించు నీటినుండి విద్యుచ్ఛక్తి నుత్పత్తిచేయుటకు యీ టర్ బైన్లుతోడ్పడుతాయి.

జమ్ము, కాశ్మీరులో యింతవరకు కుప్వారాలో 2 కిలోవాట్లశక్తిగలటర్ బైన్లు రెండు నెలకొల్పబడినవి. మరో 8 నెలకొల్పుటకు పథకంయూహించబడిందని అధికార ప్రకటన జరిగింది. 26 నుండి 250 కిలోవాట్లవరకు యివి వుత్పత్తిశక్తికలిగి యుంటాయి.

ఛాలియాలో యింతవరకు నెలకొల్పబడిన 21 కిలోవాట్ల సెట్ కాకమరో 17 కిలోవాట్ల సెట్‌ను భార్మరులో యేర్పాటు చేయుటకు హిమాచల్ ప్రదేశ్ అధికారులు తలపెట్టారు. పంజాబ్ లో 50కిలోవాట్లసెట్టువనిసాగుచున్నది. మరో సెట్ కూడా యీ రాష్ట్రంలో నెలకొల్పబడుతుంది. ఉత్తరప్రదేశ్ లో 5 సెట్లను నెలకొల్పుటకు పరిశీలన జరిగింది. మరికొన్నిప్రాంతాలలో కూడ నెలకొల్పు విషయమై పరిశీలనలు జరుగుచున్నవి.

— —

ఈనెల 4 వ తేదీన ఉదయం 8 గం॥ లకు ఉస్మాన్ షాహీలోని హైందూ పాఠశాలలో యజ్ఞము, ప్రార్థన జరుగును. శ్రీ డి. లక్ష్మీనరసయ్యచే సత్యార్థ ప్రకాశము పఠించబడును. పం॥ మున్నాలాల్ మిశ్రచే "ఆర్య సమాజము" యొక్క సిద్ధాంతముపై ఉపన్యసించెదరు.

ఖమ్మంజిల్లా వెనుకబడిన జాతుల సమావేశం

కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచాలని తీర్మానం

(స్వకీయ విలేఖరి)

ఖమ్మం, ఫిబ్రవరి 1

ఖమ్మం పట్టణ వెనుకబడిన జాతుల సంఘ కార్యకర్తల సమావేశము స్థానిక వర్తక సంఘ కార్యాలయ భవనంలో సంఘ అధ్యక్షుడు శ్రీ కళాతె అప్పారావు అధ్యక్షతన జరుపబడింది.

ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వర్రా శ్రీనివాసరావు సర్వతోముఖవిజయానికి కృషిచేయుటకుగాను కార్యకర్తలు తాము చేయవలసిన కృషిని గూర్చి నిర్ణయించుకొంటూ పలువురు తమతమ బాధ్యతలను స్వీకరించారు.

పరిముఖ కార్మిక నాయకుడు శ్రీ కంబాల వెంకటప్పయ్య జాతీయ సంస్థను గెలిపించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతూ కార్యకర్తలు అనన్య మనస్కులై కాంగ్రెస్‌కు మన నియోజకవర్గములో అఖండ విజయాన్ని చేకూర్చాలన్నారు.

శ్రీ కళాతె అప్పారావు తమ అధ్యక్షోపన్యాసములో జాతీయ పోరాటములో మనం ఎలాంటికష్టాల్ని లెక్కచేయకుండా అచంచలమైన పోరాటం జరిపి స్వతంత్రాన్ని తెచ్చుకున్నామనీ అలాగే జాతీయ నిర్మాణ కృషిలో ప్రజాస్వామిక వ్యతిరేకశక్తులను ధైర్యముగా ఎదుర్కొని మన మాతృభక్తిని మొక్కవోనిదిగా ప్రదర్శించుకోవాలనీ, వ్యక్తిప్రాధాన్యతకంటే సంస్థ ప్రాధాన్యతను ప్రచారం చేసి, కాంగ్రెస్‌కు విజయం చేకూర్చాలనీ ఉద్ఘాటించారు.

ఈ సమావేశంలో ఇంకా శ్రీయుతులు పి. తిరుమలరావు, చింతల రామలు, పెరవెల్లివెంకటరమణయ్య పర్వా శ్రీనివాసరావు, చందాల కృష్ణమూర్తి, గుడ్ల సత్యం, డి కనకరత్నం ప్రభృతులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీయస్. లక్ష్మీనరసయ్యకృతజ్ఞతలు తెలిపారు.

—...

ఇబ్రహీంపట్నం తాలూకా వర్తకసంఘం

అధ్యక్షులుగ బి. యాదయ్య యెన్నిక

హైదరాబాదు, ఫిబ్రవరి 1

ఇబ్రహీంపట్నంతాలూకా వర్తక సంఘం వార్షిక ఎన్నికలు డిసెంబరు 15 వ తేదీన ఇబ్రహీంపట్నంలో ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమలు మరియు పారిశ్రామిక సమాఖ్య శాఖ్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీజాలూరి వీరేశలింగంగుప్త అధ్యక్షతన జరిగినవి.

81 మంది సభ్యులతోకూడి మేనేజింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు- ఈక్రింది వారు కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడినారు-

శ్రీయుతులు బి- యాదయ్య [అధ్యక్షుడు]; కె-ముసలయ్య [ఉపాధ్యక్షుడు]; పి- జంగయ్య ([ప్రధాన కార్యదర్శి); కె- చిన బసప్ప (కార్యదర్శి); బి- జగ్గయ్య (సహాయకార్యదర్శి); మరియు గులాబ్ చంద్ (కోశాధికారి)

—...

రామన్నపేటలో భారతసేవక సమాజ్ శిక్షణ శిబిరం

నల్లగొండ, ఫిబ్రవరి 1

రామన్నపేటబ్లాక్ హెడ్‌క్వార్టర్సులో గతనెల 8 వ తేదీనుండి 17వ తేదీవరకు నిర్వహించబడిన భారత సేవక్‌సమాజ్ విద్యార్థుల శిబిరమునకు రామన్నపేట సమాజాభివృద్ధి అధికారి శ్రీ పి. వి. రాజరత్నం ప్రారంభోత్సవంచేశారు. ఈ శిబిరంలో 45గురు విద్యార్థులు మరియు 5గురు సాంఘిక కార్యకర్తలు శిక్షణ పొందారు.

కొమ్మాయిగూడ, రామన్నపేట మధ్యగల రెండుమైళ్ళ రోడ్డును బాగు పరచుటకు శిక్షకులు శ్రమదానం చేశారు-

ఈ శిక్షణకాలంలో బ్లాకుయొక్క ఎక్టెన్షన్ అధికారులు వివిధాంశాలను విద్యార్థులకు బోధించారు. ప్రతిరోజు సాయంత్రము సాంస్కృతిక కార్యక్రమాలుకూడ నిర్వహింపబడినవి.

శ్రీ పి. వి. రాజరత్నం ఉపన్యసిస్తూ, కుటీర మరియు చిన్నతరహా పరిశ్రమలద్వారా గ్రామ ఆర్థికాభ్యున్నతికి యువకులు నిర్వహించవలసిన పాత్రను వివరించారు.

క్యాంపుప్రధానాధికారి శ్రీ కె. వి సుబ్బారెడ్డి శిక్షణ సమయములో మంచి శ్రద్ధ కనబరిచారు

...—

గౌలీగూడాలోని బాలాజీ

మందిరంలో అష్టగ్రహకూటనివారార్థం, నారాయణ యజ్ఞము 31 వ జనవరి నుండి ప్రారంభించబడినది. ఫిబ్రవరి 7 న సమాప్తమగును. ప్రతిరోజు హోమములు, జప తపాలు, భజనలు నిర్వహించబడుచున్నవి. భక్తులు వచ్చి ప్రసాదముస్వీకరించవలయునని కోరబడుచున్నది.

ఖనిజోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్

ప్రపంచ దేశాలతో సాటిరాగలదని ఖనిజ పరిశ్రమల గోష్ఠి నారంభిస్తూ శ్రీ పాయ్ ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 1

దేశంలోని ఖనిజ సంపదను కనుగొని, దానిని సరియైన విధముగా వినియోగించు కొనకున్నచో యేదేశమూ అభివృద్ధి చెంది నవనాగరిక దేశ మనిపించుకోజాలదనీ ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ అన్నారు.

శాస్త్రీయ పద్ధతుల ద్వారా సరియైన కృషి జరిపిన ఆంధ్రప్రదేశ్ ప్రపంచంలోని ఖనిజోత్పత్తి దేశాలకు సాటిరాగలదనీ శ్రీ పాయ్ అన్నారు.

"ఆంధ్రప్రదేశ్‌లోని ఖనిజ పరిశ్రమలు" అను సంశంపై నేడిచట ఒక గోష్ఠి నారంభిస్తూ అమెరికా, ఇంగ్లాండు, రష్యా మొదలైన అభివృద్ధిచెందిన దేశాలతో పోల్చిచూచిన భారత దేశంలో ఖనిజ సంపదను మిక్కిలి స్వల్పంగా వినియోగించుకొనుట జరుగుచున్నదని శ్రీ పాయ్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ లో ఖనిజ సంపద అమితంగా వుంది. భారత దేశంలో ఉత్పత్తియగు బాక్సైట్లు దాదాపు పూర్తిగా ఆంధ్రలోనే ఉత్పత్తియగుచున్నవి అస్బెస్టాస్ దాదాపు 70 శాతం యిచటి ఉత్పత్తే. ఇనుము, సున్నపురాయి, బొగ్గు, యితర ఖనిజాలు గూడ ఆంధ్రలో చాలా ఉన్నాయి. బొగ్గుతప్ప యితర ఖనిజాల ఉత్పత్తికి చెప్పుకోదగిన ప్రయత్నము రాష్ట్రములో జరుగుటలేదు. ఇపుడు ఉత్పత్తిచేయు ఖనిజాలు కూడ యెగుమతి చేయబడుచున్నవి. ఖనిజ సంపదాభివృద్ధికి శాస్త్రీయ పద్ధతులను మనము అవలంబించాల్సి వుంది. మైనింగ్ కార్పొరేషన్ పరిశ్రమలకు తగు చేయూతనిచ్చి అభివృద్ధికి దోహదము చేస్తుందని శ్రీ పాయ్ అన్నారు.

ఆంధ్రలోలభ్యమగు బొగ్గు, ఇనుము నుండి భద్రావతిలో కన్నా తక్కువ ఖర్చుతో ఉక్కును ఉత్పత్తిచేయవచ్చని పరిశోధనలవల్ల తెలిసినట్లు పాయ్ వెల్లడించారు.

వాణిజ్య పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీ బి. కె. నాయుడు గోష్ఠికి అధ్యక్షత వహించారు, ఆంధ్రప్రదేశులో పరిశ్రమల అభివృద్ధికి యేవిధమైన కృషి జరుగుచున్నదో ఆయన వివరించారు.

రాష్ట్రమందు లభించిన ఖనిజాల ప్రదర్శన కూడ యీ సందర్భమున యేర్పాటు చేయబడింది.

...—

అంతర్-ఆఫ్రికా, మలగాసీ సంస్థ

యేర్పాటుకు ఆఫ్రికాదేశాల అంగీకారం

లాగోస్, ఫిబ్రవరి 1

ఆఫ్రికా దేశాల మధ్య ఆర్థిక, రాజకీయ సంబంధాలను పెంచుటకు ఒక నూతన సంస్థను నెలకొల్పాలని 20 ఆఫ్రికాదేశాల నాయకులు యేకాభిప్రాయానికి వచ్చారు.

అంతర్-ఆఫ్రికా, మలగాసీ సంస్థ నిబంధనావళి 5 రోజులపాటు జరిగిన ఆఫ్రికాదేశాల సమావేశంలోచర్చించబడింది ప్రస్తుతరిత్యానంలో యేదేశ ప్రతినిధులు సంతకాలు పెట్టారో ఆదేశాలు మూడింటిలో రెండవవంతు ఆమోదం తెలిపినచో అమలులోకి వస్తుంది.

...—

జలాశయాల్లో మత్స్య వేట

హైదరాబాదు, ఫిబ్రవరి 1

మత్స్యపరిశ్రమ శాఖకు చెందిన లోతునీటి విభాగంవారు ఆంధ్రప్రదేశ్‌లోని జలాశయాల్లో మత్స్యవేటజరిపి 196 -61లో నిజాంసాగర్‌లో (చేపలు దొరుకనికాలం జులై, ఆగస్టునెలలలో) పదినెలలకాలంపాటు పనిచేసి రూ. 9,090-81 న-పై. విలువగల 80 వేలపౌండ్ల చేపలనుపట్టారు ఈసంవత్సరము పూర్వపురికార్డును అధిగమించగలదని భావించబడుచున్నది. వీరు పట్టిన చేపలు హైదరాబాదు అమ్మకపు విభాగం ద్వారా అమ్మబడుతాయి.

— —

కామారెడ్డిలో అన్నదానం

కామారెడ్డి, ఫిబ్రవరి 1

కామారెడ్డిలో వారంరోజులపాటు జరిగిన మహారుద్రయజ్ఞ సందర్భకగా స్థానికగంజ్ ప్రాంతంలో రోజుకు 15 వేలమందికు అన్నదానంజరుగుతున్నది.

భద్రతా మండలిలో కాశ్మీరు సమస్య

చర్చించాల్సినపరిస్థితిపరిష్కరించలేదని శ్రీ మీనన్

న్యూఢిల్లీ, ఫిబ్ర 1

ఇంతకుపూర్వం భద్రతామండలిలో కాశ్మీర్ సమస్యపై చర్చజరిగినతరువాత నేటివ

3 వ వారము

ఫిబ్రవరి 2, 3, 4 తేదీలలో

ఉ॥ 11.30 గం॥

ప్రత్యేక ఆటలు:

సత్యజిత్ రాయ్ వారి

ఉత్తమ చిత్రం

తీన్ కన్య

(ఇంగ్లీషులో ఉపశీర్షికలతో

బెంగాలి చిత్రం)

"గురుదేవ్ టాగూర్" పోస్టు

మాస్టర్, మణిహార్, సమాప్తి

3 ప్రఖ్యాతకథలు.

లిబర్టీ- బషీర్ బాగ్

ఫోన్ నెం. 32741.

హైద్రాబాదు-ఎ

405.4 మీ (740 కిలోసై)

శనివారం ఫిబ్రవరి 3

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని:(విజయవాడనుండి రిలే),6-55 కార్యక్రమ వివరణ, 7.00 తె-వా, 7-15 సంగీతశిక్షణ, 7 30 విజయవాడ వలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం, 8-45 పత్రికా సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1 30 లలిత సంగీత్: ఎం. వెంకటగోపాలన్, 1 50 తె-వా, 2-00 హైద్రాబాద్ బి వలె, 2-0 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె. 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 బాలానందం పిల్లల కార్యక్రమము, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడప్రోతలకు, 7-00 తె-వా, 7-15 ప్రసంగము (ఉర్దూ). 7-30 విజయవాడవలె, 7-40 ఆధునిక్ హిందీ కావ్యమేం ప్రేమ్ కే వివిధ్ రూప్: ప్రాణిమిత్రా కే ప్రతి ప్రేమ్ ప్రసంగము (హిందీ) డా॥ విష్ణుస్వరూప్, 7-5 విరామ సంగీతం, 7-55 ప్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 8.00 ఆంగ్లములో, 8-10 విరామ సంగీతము, 8-15 వాద్య సంగీతం. 8-3 రేడియో వార్తా చిత్రం, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుత విషయాలు వార్తాసమీక్ష ప్రసంగం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9 30 అఖిల భారత సంగీత కార్యక్రమము నివారుతిబువ సార్నాయిక్ (ఢిల్లీనుండి రిలే. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

61.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 8-45 పత్రికా సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె, 12-10 ఎ. ఆర్. వెంకట రామన్, 12 30 హైద్రాబాద్ ఎ వలె, 2.00 ఎ.ఆర్. వెంకటరామన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 (మీ4990 కిలోసై)

8-45 హైదరాబాదు ఎ వలె, 4-5 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6 15 గ్రామ స్థుల కార్యక్రమము, 7.00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె. 7-40 ప్రాదేశిక్ సంగం సంగీత్. 8-00 హైదరాబాదు ఎ వలె. 9-15 రక్త సంబంధము నాటిక. 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6 35 భక్తి రంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 చల్లపల్లి కృష్ణమూర్తిశాస్త్రి: వయోలిన్ 8.00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాదునుండి రిలే). 1-00 "వనితావాణి," 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక పత్రికటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 మన పురావస్తు స్థానములు గుంటూర్లి రూపకము రచన: రాళ్ళబండి సుబ్బారావు, 7-40 ఫిల్మ్ గీతం, 8-00 చల్లపల్లి కృష్ణమూర్తిశాస్త్రి: వయోలిన్, 8-30 రేడియో వార్తా చిత్రం, 8.40 విరామ సంగీతం, 8-45 ప్రసంగము (హైద్రాబాద్ నుండి రిలే). 9-00 అం-వా, 9-15 నాటిక (హైదరాబాద్ నుండి రిలే). 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము నివారుతిబువ సార్నాయిక్ (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

—...

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, ఫిబ్రవరి 1

బంగారం 10 గ్రాం	120-00
ఆర్నమెంట్ ,,	120-25
నవరత్న	97-00
వెండి (1 కిలో గ్రాంధర)	214.00
వెండి చిల్లర	2-15

టెండర్ నోటీస్

దిగువ పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజయవాడ, డోర్నకల్ డబ్లింగ్, డోర్నకల్ సెంట్రల్ రైల్వేవారు 28-2-1962 మధ్యాహ్నం 15-00 గం. వరకు అందునట్లు సీల్డు కవర్లలో టెండర్లు కోరుచున్నారు.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా మొత్తం	డిపాజిట్ చేయవలసిన పైకం
(1)	2" గేజులెడ్‌తో ప్రభుత్వ రుసుముతో సహా గంగినేని వద్ద విరిగిపోయిన హార్డ్ స్టోన్ బ్యాలెస్ట్ చేతివి లేక మిషన్‌వి ఇంజనీర్ సూచనప్రకారం రైల్వే ప్రదేశములో సప్లయి చేయుట మరియు కుట్టుట. CFT	రు 5 లక్షలు.	8,800
(2)	,, ,, ఎట్టుపాలెం వద్ద. ,,	5 లక్షలు	8,800

షెడ్యూలుగల టెండర్ ఫారమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం విజయవాడ - డోర్నకల్ డబ్లింగ్, డోర్నకల్, సెంట్రల్ రైల్వే నుండి ప్రతిపనికి విడిగా సెట్టుకు రు. 2/- చెల్లించి, పోస్టు ద్వారా 22-2-1962 వరకు వ్యక్తిగతముగా 26-2-1962 వరకు పొందవచ్చును

28 వ వారము దిగ్విజయముగా నడచుచున్నది.

సిటిజెన్స్ ఫిలిమ్స్ టెక్నికలర్ సమర్పణ

గంగాజమున

తా॥ దిలీప్‌కుమార్ * వైజయంతిమాల * నాసిర్ ఖాన్

ప్యాలెస్- హైద్రాబాద్. ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-30 గం॥

11 వ వారము:

అశోక్ నిజామాబాద్. లక్ష్మి గుల్బర్గా.

—సంగీత్ ఫిలిమ్స్ విడుదల.

10 వ సంయుక్త వారం!

ఎన్. ఏ. టి. వా:

గులేబకావళి

కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, ఋష్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభం, వల్లరామమూర్తి.

ప్రభాత్- హైద్రాబాద్.

అలంకార్- సికింద్రాబాద్.

ఆటలు: 2-45, 6-00, 9-30

రామా వరంగల్ శ్రీప్రభాత్ నిజామాబాద్

—విజయ రిలీజ్.

15 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జీస్

జంగ్లీ (ఈస్ట్‌మ్యాన్ కలర్)

తా॥ షమ్మీ కపూర్, సైరాబాను, నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ

సంగీతం: శంకర్ - జైకిషన్

దిల్‌షాద్ హైద్రాబాద్ అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-15, 6 30, 9-30.

మరియు ప్రకాష్- గుల్బర్గా

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం

బి. ఆర్. ఫిలిమ్స్ వారి:

'ధర్మపుత్ర'

తారాగణం - మాలాసిన్హా, శశికపూర్, రెహమాన్, ఇంద్రాణిముఖర్జీ, మనోహన్ కృష్ణ, తబస్సుమ్, దేవన్, రోహిత్, నీరూపరాయ్.

జమ్రుద్ మహల్ (పూర్తి ఏర్ కండిషన్డ్ హాల్) హైద్రాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజూ 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

మరియు

లిబర్టీ - నాందేడ్ గుల్జార్ - ఔరంగాబాద్ మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవాలు

జనగామలో

జనగాం, కొత్తబస్తి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉ. 4 న్నర గం॥ ప్రభాతభేరి జరిపించి, 8-15 గం॥ ఉన్నవిద్యాశాఖాధికారి (శ్రీ) సింగరాజుస్వామిచే పతాకావిష్కరణ గావించబడింది రిపబ్లిక్ డేయొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు వివరించిరి. సాయంకాలము ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచబడినవి.

వెలిమలలో

జనవరి 26 వ తేదీన ఉదయము గం॥ 5.30 కు విద్యార్థులు ప్రజలు జాతీయ గీతములు పాడుచు, జయ జయ ధ్వనులు చేయుచు గ్రామములో ఊరేగింపు చేసిరి. ఈ సందర్భమునందు ఈ గ్రామములో అనంత పద్మనాభస్వామి జాతర, ఉత్సవము ఉండుట వలన వచ్చిన ప్రజలు ప్రభాత్‌ఫేరీ మరియు జండావందనమునందు పాల్గొని ఎంతో వైభవముగా జరిపిరి. పాఠశాలావరణమున 8 గంటలకు ప్రధానోపాధ్యాయులగు (శ్రీ) పి. డి స్వామెల్ అధ్వర్యాన పతాకావిష్కరణజరుపబడినది. (శ్రీ) బి. గోపాల్ రెడ్డి సహాయోపాధ్యాయుడు స్వతంత్రదినోత్సవము యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఉపన్యసించిరి. తరువాత బడి పిల్లలకు మిఠాయి పంచబడినది. ఉదయము 9 గంటలనుండి 10-30 గంటల వరకు విద్యార్థులు మరియు అధ్యాపకులు గ్రామములోని మురికినీటి కాలవలన్ని యుగ్రామహరిజనవాడను ఊడ్చి శుభ్రముచేసిరి. ఎంతోమంది గ్రామప్రజలు పంచాయతీ సభ్యులు పాల్గొనిరి మధ్యాహ్నము 2 గంటల నుండి 4 గంటలవరకు (శ్రీ) గులామ్ మహమ్మదుఅన్సారి సహాయోపాధ్యాయుల ఆధ్వర్యాన ఆటల పోటీలు జరుపబడినవి ఆటపోటీలలో గెలుపొందిన బాల బాలికలకు గ్రామ సర్పంచ్ (శ్రీ) ఈశ్వరయ్యగౌడ్ చే బహుమతులు ఒసంగబడినవి. రాత్రి 8 గంటలనుండి 0 గంటలవరకు విద్యార్థులచే కమ్యూనిటీ డెవలప్ మెంట్ (గ్రామాభివృద్ధిపై) (శ్రీ) అన్‌సారి స॥ ఉ॥ గారు వ్రాసిన బుర్రకథను మరియు నాటకమును ప్రదర్శించిరి.

తిప్పర్తిలో

ఈనెల 26 వ తేది ఉదయమున 5 గంటలకు ప్రభాత్ ఫేరీలో స్థానికబిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు (శ్రీ) లక్ష్మి నారాయణ జండావందనము చేసి నపిదప రిపబ్లిక్ దినోత్సవము గురించి ఉపన్యసించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలో పలువురు ప్రముఖులు ఉపన్యాసము లిచ్చారు. (శ్రీ) రంగారెడ్డి పిల్లలకు మిఠాయి పంచారు.

వెల్లుట్లలో

26 జనవరి 1962 సంవత్సరము వెల్లుట్ల గ్రామమందు రిపబ్లిక్ దినోత్సవము జరిగినది. ఉదయం 6 గంటలకు పాఠశాలవిద్యార్థులు మరియు గ్రామ యువకులు గ్రామములో ఊరేగించి 8 గంటలకు గ్రామ సర్పంచ్ (శ్రీ) అయ్యలరాజయ్య పతాక వందనము గావించినారు. విద్యార్థుల్చి జాతీయ గీతాలాపన తర్వాత (శ్రీ) జలాలొద్దీన్ బి. యల్, డబ్ల్యు. వెల్లుట్ల మరియు (శ్రీ) అబ్దుల్ అజీజ్ రిటైర్డ్ ఇన్ స్పెక్టర్ ఉపన్యసించిరి.

సాయంత్రము విద్యార్థులు ఆటలలో గెలిచినబాలురకు బహుమతులు మరియు మిఠాయిలు పంచబడినవి. గ్రామ యువకులు మరియు గ్రామ పంచాయతి పంచ్‌ల యొక్క మహాఆనందముతో ముగింపబడినది.

గుడివాడలో

జనవరి 26వ తేదీఉదయం 9 గంటలకు గుడివాడ పట్టణ మాధ్యమిక పాఠశాలలో శ్రీగుత్తా రామకృష్ణయ్య జండాను ఎగురవేసిరి. డాక్టరు (శ్రీ) నందివాడ విశ్వేశ్వరరావు సభకుఅధ్యక్షత వహించారు.

(శ్రీ) యుతులు యం. మోహనరావు, జి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎం. వి. తిరుమలరావు, కోగంటిదుర్గామల్లికార్జునరావు, కె ప్రభాకరావుగార్లు రిపబ్లిక్ దిన ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. చెడుగుడి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు యోగ్యతాపత్రములనిచ్చారు. పాఠశాల వారు మధురపదార్థములను పంచిపెట్టారు.

కూచలాపురంలో

ఉదయం 5 గంటలనుండి 7 గంటల వరకు గ్రామ ప్రముఖులు స్త్రీలు పిల్లలు హరిజనులు. గిరిజనులు బాజాభజంత్రీలతో ప్రభాత్ ఫేరి జరిపిరి. 7 గంటలకు పంచాయతీ కార్యాలయము (శ్రీ) కె.గణపతిరావుసర్ పంచ్ గారిచే త్రివర్ణపతాకము ఎగురవేయబడినది అ తరువాత అల్పాహారవిందు జరిగినది. విద్యా దానముకొరకు బీద హరిజన పిల్లలకు విద్యాసౌకర్య పరికరాలు పంచాయత్‌నుండి ఇవ్వబడినవి. 11 గంటలకు యువజనమండలి ఆధ్వర్యమున జరిగిన ఆటలపోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడినవి. ఈ కార్యక్రమములో పాల్గొనినవారు (శ్రీ) కె. గణపత్‌రావు సర్ పంచ్ (శ్రీ) పరశురాము ఉపసర్పంచ్ (శ్రీ) దరమ్ సింగ్ పోలీస్ పటేల్ వతందార్ (శ్రీ) యస్. భూమారెడ్డి బడిపంతులు (శ్రీ) కె. రాములు కార్యాలయ (శ్రీ) కోట శంకర్, (శ్రీ) గోండభీమయ్య (శ్రీ) సాంబు మాదీ సాంబన్న.

విజయవాడ కార్మిక సంక్షేమ కేంద్రంలో

ఉదయము 8 గంటలకు (శ్రీ) జి. పట్టాభిరామయ్య జాతీయపతాకమును ఎగురవేసిరి. (శ్రీ) జి. ఏ. సాంబశివ శాస్త్రి పిల్లలకు పాలు మిఠాయిపంచి వారు శిశు ప్రదర్శనము జరిగినది- మొత్తము 12 మంది శిశువులు అందులో పాల్గొనిరి, పిన్నలకు పెద్దలకు ఆటలపోటీలు జరిగినవి.

మధ్యాహ్నము 2 గంటలకు (శ్రీ) సి. డి. సామ్యుల్ అధ్యక్షతను "చేతి వృత్తులవలన లాభములు- నష్టములు" అను అంశముపై చర్చజరిగినది. ఈ చర్చలో స్త్రీపురుషులు పాల్గొనిరి.తదుపరి రిపబ్లిక్ డే ప్రాముఖ్యమునుగూర్చి సభకు (శ్రీ) యస్. ఆనందరావు అధ్యక్షత వహించి రిపబ్లిక్ డే ప్రాముఖ్యమునుగూర్చి విశదీకరించి, ఆటలలోను చర్చలోను ప్రథములుగా నెగ్గినవారికి బహుమతి ప్రదానము గావించిరి.

రాత్రి 7 గంటలనుండి (శ్రీ) తె పై. ప్రేమయ్యఅండ్ పార్టీ వారిచే లలితసంగీతకచేరీజరిగినది తదుపరి "శ్రీకృష్ణదేవ్ బుల్గానిన్ భారతదేశ పర్యటన" అను చలనచిత్ర ప్రదర్శన జరిగినది. (శ్రీ) పి. కోదండపాణి, (శ్రీ) సి లీలా కృష్ణమూర్తి గార్లు చిత్రవేషధారణ చేసిరి. 9 గంటలకు (శ్రీ) సి. లీలాకృష్ణమూర్తి శివప్రభృందముచే నృత్య ప్రదర్శనలు జరిగినవి.

(శ్రీ) టి. రాజేశ్వరరావుగారి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.

నెల్లుట్లలో

నెల్లుట్లలో 26-1-62వ తేదీన ప్రజాస్వామ్య దినోత్సవము జరిగినది

ఉదయము 8గంటలకు విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రభాతఫేరి జరిపిరి. ఉదయము 8-15 లకు పాఠశాలలో పతాకవందనము జరుపబడినది. గ్రామ పంచాయతీ సభ్యులు, విద్యాకమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనిరి. అనంతరము విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు గ్రామములో ఊరేగింపు జరుపుచు హరిజన వాడలోను, పంచాయతీబోర్డు కార్యాలయములోను పతాకవందనము జరుపబడినది.

పై ఉత్సవములను పురస్కరించుకొని కుల మత, విభేదములను పాటించక పోవుటవలనను 26-1-62మధ్యాహ్నము 1 గంటలకు పాఠశాలలో విద్యార్థుల సమష్టిభోజనము ఏర్పాటు జేయబడినది. ఇందులో 200 విద్యార్థులు, 81 గ్రామప్రముఖులు మరియు (శ్రీ) చేటూరు సీతారామరెడ్డి, ఉపాధ్యక్షులు, వం-స- జనగామగారు శ్రీ గోకా రామలింగము ఎం-ఎల్-ఎ, ఎస్-ఇ.టి జనగామగారలు పాల్గొనిరి. దీనికి పాఠశాల వ్యవసాయములో పండించిన జొన్నలను ఉపయోగించిరి.

సాయంత్రం 6 గంటలకు (శ్రీ) యుత టి. సింగరస్వామి ఉప విద్యాశాఖాధికారి అధ్యక్షతన బహిరంగసభలో సుమారు 2000 ప్రజలు పాల్గొనిరి. ప్రజాస్వామ్యముప్రజాశాంతి అభివృద్ధి విద్యావశ్యకతనుగూర్చి (శ్రీ) కిషన్ రావు (స-ఉ) (శ్రీ) చిట్లమోహన్ రెడ్డి, (శ్రీ) కె సత్తయ్య (సర్ పంచ్) (శ్రీ) కె. యాదగిరిగారు (వి-శ-ప) ఉపన్యసించిరి. అధ్యక్షులు (శ్రీ) టి. సింగరస్వామి ఉత్సవముల సందర్భమున జరిగిన ఆటలపోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానము చేసిరి.

రాత్రి 8-30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమములలో పాఠశాల బాలికలు తమ గాన, నృత్యములచే పెద్దలను సంతోషింపజేసిరి. పాఠశాల విద్యార్థులు "కొండదొర" యను నాటికను ప్రదర్శించిరి. విచిత్ర వేషధారణలో మోహనరెడ్డి (4వ గ్రేడు) విద్యార్థి బహురమ్యముగా, గొల్లవేషములోనటించెను. రాత్రి 11-30వరకు ఈకార్యక్రమములు విజయవంతముగా జరిగినవి. (శ్రీ) ఎం- డి- సులేమాన్ ప్ర.ఉ. గారి కృతజ్ఞతావందనములతో ఈ కార్యక్రమము ముగిసినది.

చిల్‌ముల్ మైల్వార్‌లో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున పాఠశాలఉపాధ్యాయులుశ్రీసాయన్న మరియు విద్యార్థులు ప్రభాతఫేరి గావించిరి. పోలీసుపటేలు శ్రీనవాజ్ రెడ్డి పతాకవందనము చేసిరి. తరువాత ఆటపోటీలు జరిగెను. గెలుపొందినవారికి పంచాయతీ కార్యాలయము సర్ పంచ్ (శ్రీ) జగన్నాథ్ రెడ్డి బహుమతులిచ్చిరి.

మల్కాపురములో

26 జనవరిన గ్రామ కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యమున ప్రజలు, పంచాయతీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి "భారత రిపబ్లిక్ దినము" అతి వైభవముగా జరిపిరి. ఉదయము 6గంటలకు కేంద్ర పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల, స్టోన్ కంపెనీ ప్రయివేటు పాఠశాల విద్యార్థులు ప్రభాత్‌ఫేరి జరిపిరి. ఉదయము 7 నుండి 8 గంటల వరకు గ్రామములో గాంధీమందిరము, పంచాయతీ కార్యాలయము, పోస్టాఫీసు, కేంద్ర పాఠశాల, స్టోన్ కంపెనీ మొదలగు కార్యాలయములపై ఆయా కార్యాలయ నిర్వాహణాధికారులు "పతాకమును" ఎగురవేసిరి. పురప్రజల తరపున మరియు స్టోన్ కంపెనీ తరపున బాలురకు మిఠాయి పంచబడినది. కేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు "రిపబ్లిక్" డేపై ప్రసంగించిరి. గ్రామ సేవక్ అయినల్లి అధ్యక్షతన పంచాయతీ తరపున ఆటపోటీలలో నెగ్గిన విద్యార్థులకు (శ్రీ) నవాబురెడ్డి గ్రామ పోలీసు పటేలు బహుమతులు పంచిపెట్టిరి.

కేంద్ర పాఠశాలలోవివరగతి విద్యార్థులు "మనటుట"అను ప్రసంగ నాటికను ప్రదర్శించిరి. రిపబ్లిక్ డేఉత్సవమునకు విరాళములు ఇచ్చిన పుర ప్రజలకు, పంచాయతీ కార్యకర్తలకు (శ్రీ) ప్రధానోపాధ్యాయులుప్రాథమికపాఠశాలగారు తమ శుభాభివందనములు సమర్పించిరి.

కేంద్ర పాఠశాలలో గ్రామ భజన మండలివారి భజన కార్యక్రమములచే రాత్రి 8 గంటలకు కార్యక్రమము ముగింపబడినది. స్టోన్ కంపెనీభవనము వివిధ రంగుల దీపములతో అలంకరించిరి.

ఉరుమడ్లలో

(శ్రీ) వెంకటేశ్వర్ రావు తమ ఉపన్యాసములో 26వ జనవరి ప్రాముఖ్యతను తెలుపుచు, కాంగ్రెస్ సంస్థ ఆరువది సంవత్సరములు కష్టపడి స్వరాజ్యము సంపాదించి మనలభాగినిత్వము నుండి తొలగించినదని. అట్టి సంస్థను మన జన్మాంతరము మరువరాదని, దాని అభివృద్ధికి మనము పాటుపడవలయునని, మనకులభించిన స్వరాజ్యమును నిలబెట్టుకొనవలయునన్న చోమనము కూడా, కీర్తిశేషులయిన మహాత్మాగాంధీ మరియు వల్లభభాయి పటేలు మాదిరిగా నిర్మలత్వముతో పట్టుదలతో ఐక్యతతో మెలగవలసిన బాధ్యతమనపై నున్నదని వివరించిరి.

(శ్రీ) యుత ప్ర॥ ఉ॥ వారు మరియు (శ్రీ) యుత రా॥ మా॥ చారి. మరియు అంజాచారి స॥ ఉ॥ ల వారి అధ్వర్యమున ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమములు జరిపిరి.

(శ్రీ) వెంకటేశ్వర్ రావుచే ఆటల పోటీలయందు మరియు సాంస్కృతిక కార్యక్రమములందు గ్రామ పౌరులు మరియు బాలురయందు గెల పొందిన వారికి బహుమతులు పంచనయినది.

మాల్తుమ్మెదలో

ఉదయము 6-30 గంటలకు విద్యార్థులును మరియు గ్రామప్రజలునుకలిసి జాతీయ గీతాలాపనతో ఊరేగింపు జరిగినది 7-45 గంటలకు ప్రధానోపాధ్యాయులగు (శ్రీ) బి. లక్ష్మీనారాయణ జాతీయ పతాకమును ఎగురవేసిరి. (శ్రీ) బి. లక్ష్మీనారాయణ, (శ్రీ) నర్సరెడ్డి స. ఉ. మరియు (శ్రీ) యస్. మానిక్ రెడ్డి సర్ పంచ్ మొదలగువారు రిపబ్లిక్ దినోత్సవమును గూర్చియు, స్వాతంత్ర్యాన్ని సాధించినటువంటి దేశవాయకుల గూర్చి సవిస్తారముగా నుపన్యసించిరి. తదనంతరము పిల్లలకు తీపి పంచిపెట్టబడెను.

ఉదయము 11-30 గంటల నుండి సాయంత్రము 5-30 వరకు పిల్లల ఆటల పోటీలు జరిగినవి. సాయంత్రం 6 గంటలకు శ్రీమానిక్ రెడ్డి సర్ పంచ్ అధ్యక్షతన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టబడెను.

సింగితంలో

సింగితంగ్రామంలో 26జనవరి 1962 రోజున ఉదయం 6 గంటలకుజి పి.ఎస్.విద్యార్థులుమరియు గ్రామప్రముఖులు కలిసి ప్రభాత్ ఫేరి ఉ॥ 7 గంటలకు జండావందనము మరియు మధ్యాహ్నము 2 గంటలకు ఆటలపోటీలుజరుపబడెను. సాయంత్రం జరిగినసాంస్కృతిక కార్యక్రమములో అశ్వద్ధామ అను పౌరాణిక నాటకము విద్యార్థులు ప్రదర్శించిరి. ఆటల పోటీలలో నెగ్గిన విద్యార్థుల గ్రామపంచాయతి అధ్యక్షులగు శ్రీ పాపిరెడ్డి అధ్యక్షతన బహుమతులు పంచబడెను.

రావల్‌కోల్‌లో

ఉదయం 7 గం॥ పాఠశాలబాలురు ప్రభాత్‌ఫేరి జరిపిరి పాఠశాల ఆవరణలో (శ్రీ) యుత ప్రభాకరెడ్డి జండా వందనము జరిపిరి. రాత్రి పాఠశాల బాలురుసాంస్కృతికకార్యక్రమములు నిర్వహించిరి. ఆటపోటీలలో గెలిచిన వారికి (శ్రీ) వర్దారెడ్డిబహుమతులుపంచిరి.

తెనుగువాడలో వాడ పరిశుభ్రత జరిపి పిట్లాయన్న (వయోవృద్ధుడు) జండా వందనము చేసెను. జాతీయ గీతముతో కార్యక్రమము ముగిసెను.

దుబ్బాకలో

ఈ నెల 26న రిపబ్లిక్ దినోత్సవము మహావైభవముగా జరిగినది. గ్రామ పంచాయత్ అధ్యక్షులు (శ్రీ) లక్ష్మీకాంతరెడ్డి అధ్వర్యములో ప్రభాత్ ఫేరీ తీయబడినది పాఠశాల ఆవరణములో జాతీయ పతాకవందనములు చేసిరి. మధ్యాహ్నము పిల్లల ఆటల పోటీలు జరిగినవి. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆటపోటీలలో నెగ్గినవారికిసర్ పంచ్ బహుమతులు ఇచ్చినారు.

పామ్రులో

జనవరి 26 వ తేది ఉదయము (శ్రీ) దత్తాత్రేయ విద్యాలయములో (శ్రీ) బి. అర్జున రెడ్డి తెండా వెగురవేశారు. సాయంత్రం (శ్రీ) టి. వీరాంజనేయులు అధ్యక్షతను సభ జరిగింది.

(శ్రీ) యుతులు కోగంటి దుర్గా మల్లికార్జునరావు కాగంటి శరభయ్యగార్లు దేశ నాయకులను గురించి మాట్లాడినారు. పాఠశాలవారు అరటిపండ్లు పంచిపెట్టారు.

నాగారంలో

26-1-1962 తేదీన 6 గంటలనుండి 7 వరకు జయ జయ నినాదములతో ఊరేగింపు జరిగిన తరువాత 7 గంటలకు (శ్రీ) చిట్యాల మోహన్ రెడ్డి (విద్యాకమిటీ అధ్యక్షులు) గారిచే పతాకవందనముజరుపబడినది జాతీయ గీతాలాపనతో త్రివర్ణ పతాకము నెగురవేసిరి తదుపరి బాల బాలికలకు మిఠాయి పంచబడినది. 8 గంటల నుండి 11 వరకు మరియు 2 గంటల నుండి 4వరకు (శ్రీ)మహమ్మద్ అబ్దుల్ అజీజ్ (స. ఉ) గారి పర్యవేక్షణలో బాలబాలికల ఆటల పోటీలు జరుపబడినవి తరువాత రాత్రి 7 నుండి 10 వరకు యం. రామవాచారి (ప్ర ఉ.) మరియు (శ్రీ) పి. మల్లికార్జునరావు (స. ఉ) పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమములు జరుపబడినవి.

కోడంగల్‌లో

కొడంగల్ 26-1-32 రిపబ్లిక్ దినోత్సవ సందర్భమున స్థానికమాధ్యమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ప్రభాతఫేరి గావించిరి ఉదయము 7 గంటలకు కాంగ్రెసు కార్యాలయ ప్రాంగణమున (శ్రీ) కె. అచ్యుతరెడ్డి ఎం. ఎల్- ఏ- పతాకము నెగురవేసిరి. తరువాత వయసుగా ప్రభుత్వ కార్యాలయాలన్నిటియందుజండావందనముజరిగినది.

రాత్రి 10 గంటలకు ఉన్నత పాఠశాలయందు అబ్దుల్ రహీమ్‌దర్దుకవి అధ్యక్షతన ఉర్దూకవి సమ్మేళనము జరిగెను. సమ్మేళనములో స్థానిక కవులందరు పాల్గొని యుండిరి.

పసుల్‌వాడ్‌లో

గ్రామస్తులు, విద్యార్థులు ప్రభాతఫేరి గావించిరి. పంచాయతీ కార్యాలయము సర్ పంచ్ (శ్రీ) వెంకట్ రెడ్డి గారువుతిలో హన్మంతరావు జండా వందనము చేసిరి తరువాత పాఠశాల దగ్గర ఉపాధ్యాయులు (శ్రీ) భీమ్‌సేన్ రావ్ పతాకవందనము చేసిరి. ఆటల పోటీలు జరిగెను. గెలుపొందినవారికి (శ్రీ) అనంతరెడ్డి బహుమతులిచ్చిరి.

గూడెంలో

కాలూకా నిరిసిల్ల గూడెములో భారత రిపబ్లిక్ దిన సందర్భములో విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందము ఊరేగింపు జరిపి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (శ్రీ) కె. కృష్ణమూర్తి పాఠశాల ఆవరణములో జాతీయపతాకము ఆవిష్కరించిరి. మధ్యాహ్నం 2 గంటలకు ఆటలపోటీలు జరుపబడెను 5-30 లకు (శ్రీ) ఇ ప్రభాకర్ రావు అధ్యక్షతలో బహిరంగ సభ జరుపబడెను.

(శ్రీ) కె. కృష్ణమూర్తి, (శ్రీ) పి.వి. రావు మొదలగు ఉపాధ్యాయ బృందము మరియు (శ్రీ) గౌస్ మహమద్‌ఖాన్ గ్రామ సేక్‌గారలు రిపబ్లిక్ దినము యొక్క విశిష్టతను వివరించిరి. ఆటలపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచబడెను.

(శ్రీ)రంగారంలో

ఉదయం పాఠశాల బాలురు ప్రభాతఫేరి జరిపిరి. జిల్లాపరిషత్తు మాధ్యమిక పాఠశాల ఆవరణలో (శ్రీ) పి.వి. లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయుడు జండావందనము చేసిరి. (శ్రీ) కె అంజన్ రావు అధ్యక్షతన సభ జరుపబ

నేడే బ్రహ్మాండమైన విడుదల

అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఐ. ఎస్. జోహార్, మజ్ను హాస్యనటులు నటించిన చిత్రం

రెండున్నర గంటల పూర్తి వినోద చిత్రం

ముకుల్ పిక్చర్స్ వారి:

అప్లమ్ చప్లమ్

తా: రవీంద్రకపూర్, ఐ. యస్. జోహర్, కుంకుం, తివారి, మజ్ను.

దర్శకత్వం: రూప్‌కిషోరి — సంగీతం: చిత్రగుప్త

లిబర్టి హైద్రాబాద్ — కమల్ ఛాదర్‌ఘాట్ — ప్రకాశ్ మంగళ్‌హాట్.

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం.

ప్రేక్షకులకు గమనిక:- ఇదివరలో చేసికొనిన ఒప్పందం ప్రకారము ఈ చిత్రము లిబర్టి, ప్రకాశ్ థియేటర్లలో ఒక వారము మాత్రమే నడుచును.

—ఫిల్మ్స్ అండ్ ఫిల్మ్స్ రిలీజ్.

= బాజేబస్ వాసపారాలు =

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412
హైద్రాబాదు, జనవరి 31
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్కులు బియ్యం	52-50 54 50
గుజ్జులు	57-00 58-00
నెం. 19 నెంబర్లు	58-00 57-00
దొడ్డు బియ్యం	51-00 53-00
గర్కులు	52-00 54-00
వానకరాంలు	54-00 58-00
బంగారు తీగెలు	72-00 74.00
గొట్టెబియ్యం	44-00 47-00
24 నెంబర్లు	71-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	70-00 71-0
కొత్తసాంబర్లు	82-00 88-00
పాతసాంబర్లు	72-00 84-00
కుసుమ బియ్యం	82-00 68-00
పచ్చజొన్నలు	35-00 36-50
చట్టి జొన్నలు	36-00 40-00
తెల్లజొన్నలు	43-00 46-00
పసుపు	122-00 128-00
కందులు పెద్దవి	41-00 43-50
కందులు చిన్నవి	86.00 88-00
మినుములు	65-00 68-00
సెనగలు	48-00 51-00
పెసలు	42-00 45-00
ఉలవలు	27-50 31-00
తెల్లం	25-00 30-00
మిరపకాయలు	70-00 188-00
చింతపండు	70-00 125-00
పుల్లిగడ్డ	12-00 18-00
యెల్లిగడ్డ	93-00 105-00
తెల్లనువ్వులు	104-00 125-00
ఆముదాలు	64-00 67-00
ధనియాలు	57-00 62-00
కుసుమలు	47-00 50-00
యిలాతిపల్కు పెద్దది	98-00 105-00
యిలాతిపల్కు సం॥18	75-00 81-00
బన్సి గోధుమలు	62-00 68-00
కర్‌బతి గోధుమలు	56-00 61-00
పత్తిగింజలు	84 00 88 50
కందిపప్పు పెద్దది	80-00 81-00
కందిపప్పు చిన్నది	52-00 54 00
సెనగపప్పు	58 50 61-00
మినుపపప్పు	88-00 90-00
పెసరపప్పు	62-00 68-00
పల్కుమానె 10 కిలో	18.75 18-87
కల్నిపిండి	23-75 24-00
అనుములు	24-00 18.50

కరువుభత్తెము విలీనీకరణసమస్య

(మొదటి పేజీ తరువాయి)

స్టాఫ్ కౌన్సిలులో ఉద్యోగులు కోరిన కనీసలాభము కోర్కెలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవనే ప్రకటన ఉద్యోగులకు కొద్దిగానైనా మనశ్శాంతి కలుగ జేయగలదు. ఎందుకంటే, 27వ జనవరినాడు జరిగిన మంత్రి మండలి సమావేశము, ఉద్యోగుల సమస్యపై ఎట్టి నిర్ణయము గైకొనక వచ్చే సమావేశానికి వాయిదా వేసినట్లు ప్రకటింపబడుటవల్ల కలిగిన నిరాశ, అసంతృప్తి కొంత తగ్గవచ్చును.

తెలంగాణా స్కేళ్ళు

ప్రభుత్వ ప్రకటనలో ఒక ముఖ్య విషయాన్ని గూర్చిన ప్రస్తావనే లేదు. అది తెలంగాణా స్కేళ్ళకు కొత్త స్కేళ్ళు నిర్మించే సమస్య. ప్రభుత్వము పేర్కొన్న 7 వ సెప్టెంబరువాటి జాయింటు స్టాఫ్ కౌన్సిల్ తీర్మానములో "ఆంధ్రప్రదేశ్ కరువు భత్తెం" విలీనముచేసి కొత్త వేతనాల స్కేళ్ళు నిర్మించాలని ఉంది. "ఆంధ్ర ప్రదేశ్ కరువు భత్తెము" ఎందుకనవలసి వచ్చిందో తెలంగాణా స్కేళ్ళలో ఉండిపోయిన ఉద్యోగులు, తెలంగాణా కరువు భత్తెమో లేక 1958 పూర్వం ఆంధ్రప్రదేశములో అమలులో ఉన్న కరువు భత్తెమో పొందుతున్నారు. "ఆంధ్రప్రదేశ్ కరువు భత్తెము" విలీనము చేయాలని స్టాఫ్ కౌన్సిల్ తీర్మానించినప్పుడు ఉద్దేశ్యము అన్ని స్కేళ్ళు—తెలంగాణా స్కేళ్ళకు, పే కమిటీ స్కేళ్లు అంగీకరించి కూడా ఉండి పోయిన ఉద్యోగుల పాత ఆంధ్ర స్కేళ్లకు, 1958 నాటి స్కేళ్ళకు—సమానముగా ఆంధ్రప్రదేశ్ కరువు భత్తెము వర్తింపజేసి, అన్నింటికీ కొత్త స్కేళ్ళు నిర్మించాలనేదే. కాని తెలంగాణా పే స్కేళ్ళకు విలీనీకరణ పథకము వర్తింపజేయక ప్రభుత్వము, జాయింటు స్టాఫ్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానాన్ని (తో) సి పుష్టిచ్చి, ఆ ఉద్యోగులకు న్యాయము చేకూర్చలేకపోయింది. తెలంగాణా స్కేళ్ళలో ఉన్నవారికి కూర్చిన సౌకర్యములన్నీ ఆంధ్రప్రదేశ్ కరువు భత్తెము మాత్రము వర్తింపజేసి అందులో కొంత భాగము "కరువు వేతనము" (డియిర్నెస్ పే)గా పరిగణింపబడుతుందనేదే. దీనివల్ల తెలంగాణా జిల్లా కేంద్రాలలో ఉండేవారికి, ఇంటి అద్దె కొలగిపోయి నష్టము వాటిల్లుతున్నది. ఎందుకంటే ఇప్పుడు మంజూరు చేసిన కాంపెన్సేటరీ అలవెన్సు (100రు.ల లోపు వేతనము తెచ్చుకునేవారికి 8రు.లు, 100 - 200ల మధ్య వేతనము కలవారికి 5రు.లు, 200పై వేతనము కలవారికి ఏ మీ లేదు). జిల్లా కేంద్రాలలోని తెలంగాణా ఉద్యోగులు ప్రస్తుతము పొందుతున్న ఇంటిఅద్దెకన్న తక్కువయినది. 18 వ జనవరినాడు జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ తెలంగాణా స్కేళ్ళకు కరువుభత్తెము విలీనముచేసి, కొత్త స్కేళ్ళు నిర్మించడము వాంఛనీయమని ఏకీభావ ఏకగ్రీవముగా తీర్మానించబడినది. ఇప్పుడయినా ప్రభుత్వము ఈ తీర్మానాన్ని గౌరవించి తెలంగాణా స్కేళ్ళకు కొత్తస్కేళ్ళు నిర్మించగలదని ఆశిస్తున్నారు.

ఉపాధ్యాయులు, యస్.జి.టి.లు సంఘాలన్నీ విలీనీకరణ పథకాన్ని ఒప్పుకొని 31 వ జనవరిలోగా కొత్త స్కేళ్ళకు అప్షన్లు ఇవ్వవలసిందని తమ తమ సభ్యులను కోరి సుహృద్భావ వాతావరణాన్ని సృష్టించినవి. ఈ వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము వారి కనీసపు కోర్కెలు

(1) ప్రతి ఉద్యోగికి కొత్త స్కేళ్ళు స్వీకరించడమువల్ల 5/- రూ పాయి లైనా, ఒక ఇంక్రిమెంటైనా, ఏది ఎక్కువైతే అది ఇవ్వటము.

(2) తెలంగాణా ఉపాధ్యాయులు యస్.జి.టి.లు స్కేళ్ళకు విలీనీకరణ పథకము వర్తింపజేసి కొత్త స్కేళ్ళు నిర్మించడము.

ఈ రెండు కోర్కెలను పూర్తిచేసి ఉద్యోగులను సంతృప్తి పరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ఈ విషయములో ప్రభుత్వముగాని, ఉద్యోగుల సంఘాలుగాని పత్రికా ముఖముగా వాదోపవాదాలకు దిగక, ప్రస్తుత వాతావరణాన్ని కొనసాగించడము వాంఛనీయమని కూడా నేను అభిప్రాయపడుతున్నాను.

3-2-1962 శనివారం నుండి

లారల్ మరియు హార్డీ

A CHUMP AT OXFORD & BLOCK HEADS

'ఎ ఛంప్ ఎట్ ఆక్స్‌ఫర్డు & బ్లాక్‌హెడ్స్'

(ద్వివిధ ఆకర్షణ)

కడుపుబ్బ నవ్వించు 120 నిమిషముల వినోద చిత్రం

టివోలి సినిమా-సికింద్రాబాద్

(Screen)

రాజ్‌కమల్స్ - టెక్నికలర్

త్రివేణి

రాజకమల్ చిత్ర

దర్శకత్వం: వి. శాంతారాం.

ఆస్కార్ వరల్డు అవార్డుకు ఎన్నుకోబడిన తొలి మరియు ఏకైక చిత్రం

ఇప్పుడు 4 వ వారము

బసంత్ టాకీస్ హైద్రాబాద్.

ప్లాజాలో నేడు ఆఖరి రోజు

రోజూ 3 ఆటలు: 3-30, 6-00, 9-30

4 వ సంయుక్త వారం!

శాస్కర్ ప్రొడక్షన్స్ వారి బ్రహ్మాండమైన పౌరాణిక చిత్రం...

మోహినీరుక్మాంగద

(ఏకాదశీ మహాత్మ్యం)

తా: జమున, బాలయ్య, రేలంగి, సూర్యకాంతం, బాలసరస్వతి, కాంతారావు, కృష్ణకుమారి, మిక్కిలినేని.

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. — సంగీతం: ఘంటసాల.

అశోక్- హైద్రాబాద్. మనోహర్- సికింద్రాబాద్.

ఆటలు: 2-30. 6-00, 9-30.

రాజరాజేశ్వరి- వరంగల్ వెంకటలక్ష్మి- ఖమ్మంమెట్టు

—ఈస్టిండియా రిలీజ్.

వధకము వర్తింపజేసి కొత్త స్కేళ్ళు నిర్మించడము.

ఈ రెండు కోర్కెలను పూర్తిచేసి ఉద్యోగులను సంతృప్తి పరచవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇక ఈ విషయములో ప్రభుత్వముగాని, ఉద్యోగుల సంఘాలుగాని పత్రికా ముఖముగా వాదోపవాదాలకు దిగక, ప్రస్తుత వాతావరణాన్ని కొనసాగించడము వాంఛనీయమని కూడా నేను అభిప్రాయపడుతున్నాను.

ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులనుగెలిపించాలి

ములుగు తాలూకా రైతు కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

ములుగు, ఫిబ్ర 1

ములుగు తాలూకా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు తాలూకా రైతు సోదరులకందరికీ ఈముఖ్య ఒక సందేశమును పంపుతూ ఈ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపించాలని కోరారు.

ఆ సందేశం వివరాలు ఇవి:-

రైతు సోదరులారా! మనములుగు తాలూకా అన్ని విధములా చాలా వెనుకబడిన ప్రాంతము. ప్రజలకు కావలసిన అతి ముఖ్యములగు సౌకర్యములే కొరవడియున్నవని అన్నచోయి సౌకర్యముల విషయము చెప్పవలసిలేదు. శాసనసభ, లోకసభ ఎన్నికలు మరుసటి సమయము సమీపమునకు వచ్చినది. మన ప్రాంతమున ములుగు నియోజకవర్గమునకు ఇద్దరు అభ్యర్థులు నిలబడి పోటీచేయుచున్నారు. ఈనాటి ప్రభుత్వ విధానములో ఏ ఒక్క వ్యక్తిగూడా ఒంటరిగా ఏ పని సాధించలేడు. ప్రజలకు ఏ విధముగానూ ఉపయోగపడలేడు. నేడు మన రాజకీయ, సాంఘిక, ఆర్థిక విధానములన్నియూ సంఘటితమగు సమష్టి కృషిపైననే ఆధారపడియున్నవి. ప్రస్తుతము మనలను పాలించుచున్న ప్రభుత్వము త్యాగధనులు, దేశసేవకులునూ అయిన మహనీయులు నెలదరోగల కాంగ్రెస్ సేవలతోనూ వాయకులతోనూ కూడియున్నది. మన అధినేత శ్రీజవహర్‌లాల్ నెహ్రూ ఆధిపత్యమున భారత ప్రభుత్వము భారతీయులు ఎంతో అభివృద్ధి చెందుచూ వెనుకబడిన ఎన్నో ప్రాంతములు నవజీవన చైతన్యముతో విలసిల్లుచున్నవి. గత రెండు ఎన్నికలలోనూ కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులే శాసనసభ్యులుగా ములుగు నియోజకవర్గములో ఎన్నికయినారు. వెయ్యి ఓట్ల తేడా లేకపోయినూ విజయలక్ష్మి వరించుటకు ఒక్క ఓటు తేడా చాలును గదా!

ఈ తూరి ఎన్నికలలో ఓటర్లు వెనుకటివలె చైతన్యరహితులుగా లేరు. తప్పక కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించుకొని, శాసనసభకు మన కాంగ్రెస్ ప్రతినిధిని పంపుకొని, మన ప్రాంతమునందలి గ్రామములు సత్వరాభివృద్ధిని పొందగలుగుటకు సహకరించవలసియున్నది.

ముఖ్యంగా రైతుసోదరులకుమనవి చేయునదేమనగా ప్రభుత్వ ప్రణాళికలను గమనించుచు నేయున్నారు. వివిధ దేశములకూ మన అధినేతలు వాయకులు వెళ్ళి దేశాభ్యుదయమునకై సేకరించుచున్న అనేక సహకారములను ప్రత్యక్షముగా చూచుచున్నారు.

వ్యక్తిరేక ఎడము వారొసంగు మోసపూరిత వాగ్దానములనమ్మక, వారి కపటోపాయములకు లొంగక కాంగ్రెసు అభ్యర్థులకే మీ ఓట్లు నొసంగ గలందులకు మనవి చేసుకొనుచున్నాను.

4 వ మహత్తర సంయుక్త వారం

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రా వారి

పదండి ముందుకు

తా: జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, పి. ఎస్. ఆర్. ఎస్. వి. రంగారావు, జి. వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడినబాలనటుడు సురేష్, (హైద్రాబాద్ నుండి)

దర్శకత్వం: వి. మధుసూదన్‌రావు — సంగీతం: కోదండపాణి

నిర్మాత:- టి. కృష్ణమూర్తి. బి. ఎ. బి. ఎల్.

లిరిక్స్: సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, శ్రీశ్రీ.

సహకారము: జగ్గయ్య — ప్లేబ్యాక్: మహమ్మద్‌రఫీ, ఘంటసాల.

సాగర్ హైద్రాబాద్ — చిత్రా సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6 00, 9-30.

లక్ష్మి వరంగల్, ప్రకాశ్- ఖమ్మం.

— గాడ్ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

జయప్రదమైన 12 వ

సంయుక్త వారం!

అన్నపూర్ణా వారి

ఇద్దరు మిత్రులు

(తెలుగు)

నిర్మాత: డి. మధుసూదనరావు. — దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

తా: నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, కాంతారావు, జి. వి. నరోజ, సూర్యకాంతం.

దీపక్ మహల్ హైద్రాబాద్. — రాజేశ్వర్ సికింద్రాబాద్.

ఆటలు: 2-30, 6-00, 9-30 గం.

శ్రీనివాస్- వరంగల్ —నవయుగ రిలీజ్.

నేడు 2-30 గం॥ మ్యాట్నీతో ప్రారంభం



ఒకే పర్యాయం: రహత్ మహల్ — రీగల్

ముషీరాబాద్, హైద్రాబాద్ — ఖైరతాబాద్, హైద్రాబాద్

ఆటలు: 2 30, 6-00, 9-30.

9-2-62 శుక్రవారం విడుదల

దుష్టశక్తులలోనైన మానవుల జీవితగాథ

ఈ చిత్రములోని పాటలు ప్రజలకు సుపరిచితమే

లైట్ ఆఫ్ ఏషియా ఫిలిమ్స్ మాయ

తా: దేవానంద్, మాలాసిన్హా, జయంత్, అలియాఖాదర్, ముబారక్, ఆగ, సుందర్, హెలెన్, సుధీష్.

నిర్మాత, దర్శకుడు: డి. డి. క్యాశవ్ — సంగీతం: సలీల్ చౌదరి

లిబర్టి హైద్రాబాద్ — ప్రకాష్ మంగళ్‌హాట్-హైద్రాబాద్ — ? ? ? సికింద్రాబాద్

—రూపం పిక్చర్స్ విడుదల.

Edited Printed and Published by N Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd Golkonda Printing press Hyderabad A.P